గిరిజన రైతులకు సిపిఐ మద్దతు

శంకర్‌పల్లి, మార్చి 17, ప్రభాతవార్త:
మండలంలోని కొండకల్ తాండ గిరిజనులు చేస్తున్న రిలే నిరాహార దీక్షలకు సిపిఐ నేతలు సోమవారం మద్దతు తెలిపారు. ఈసందర్భంగా సిపిఐ శంకర్‌పల్లి మండలకార్యదర్శి సుధీర్ మాట్లాడుతూ.. గిరిజనులు 66 రోజులనుండి తన భూమిలో కూర్చొని మహిళలు పురుషులు నిరవధిక సమ్మె చేస్తూ ఉంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి కనిపించనట్లు, ఏమీ వినిపించినట్లు వ్యవహరించడం సరికాదన్నారు. ప్రభుత్వ భూమిని కూడా అపర్ణ కంపెనీకి అప్పచెప్పిన విక్రమ్‌రెడ్డిపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి వెంటనే రిమాండ్ చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా ఇన్చార్జి మంత్రి జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే, ఆర్డిఓ, ఎమ్మార్వో స్థానిక సిఐ చేతులు ముడుచుకొని కాపలా కాస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వ స్పందించకుంటే శంకర్‌పల్లి మండలంలో ఉన్న ఎస్సీ,ఎస్టీ,బీసీలను కూడగట్టుకుని అసెంబ్లీని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో గోపాల్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి, రామస్వామి, జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

అధికారుల నిర్లక్ష్యం వల్లే అక్రమాలు

-అక్రమార్కులపై అధికారులు జాలి

బషీరాబాద్, మార్చి 17, ప్రభాతవార్త:
అధికారుల నిర్లక్ష్యంతోనే మండలంలో అక్రమాలు రోజురోజుకు మితిమీరిపోతున్నాయని పలువురు ఆరోపణలు చేస్తున్నారు.అక్రమార్కులపై ఉక్కుపాదంమోపాల్సిన అధికారులు అక్రమార్కులతోచేతులుకలుపుతున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మండలపరిధిలోని దామర్చేడ్‌గ్రామంలో అక్రమంగా మొరంమట్టి తవ్వుతున్నట్లు గ్రామానికిచెందిన ఒవ్యక్తి బషీరాబాద్ తహసీల్దార్ వెంకటేష్‌కు చరవాణిలో ఫిర్యాదుచేశారు. దీనిపైస్పందించిన తహసీల్దార్ రెవెన్యూసిబ్బందిని దామర్చేడ్‌గ్రామానికివెళ్ళి వివరాలుసేకరించాలని ఆదేశించారు. సిబ్బంది మొరంమట్టి డంప్‌చేసిన స్థలానికివెళ్లకుండా ఫిర్యాదుదారుడి దగ్గరకివెళ్లి తమవెంట రావాలంటూ ఇబ్బందులకుగురిచేసినట్లు సమాచారం. ఎలాంటి అనుమతులులేకుండా మొరంమట్టి తవ్వుకున్న శ్రీకాంత్‌గౌడ్ ఇంటికివెళ్లిన సిబ్బంది తమమొబైల్‌లో ఫోటోలుతీసుకున్నారని రెవెన్యూ ఇన్స్పెక్టర్ నాగార్జునరెడ్డి తెలిపారు.అక్రమంగా మొరంమట్టి తవ్వుతున్నట్లు దామర్చేడ్‌గ్రామంనుండి తమకుసమాచారం అందిందని, తమసిబ్బందిని వివరాలుసేకరించేందుకు ఆదేశించామని, అక్రమంగా తవ్వకాలకుపాల్పడిన శ్రీకాంత్‌గౌడ్‌పై,ట్రాక్టర్‌యజమానులపై కేసు నమోదుచేసి జరిమానా విధిస్తామన్నారు.

ప్రజావాణికి 72 ఫిర్యాదులు

-జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్

అర్జీలను స్వీకరిస్తున్న జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్

రంగారెడ్డిజిల్లా ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 17, ప్రభాతవార్త:
ప్రజావాణికి వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లాఅదనపుకలెక్టర్ ప్రతిమాసింగ్ అధికారులకు సూచించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశమందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి (72) ఫిర్యాదులు అందాయన్నారు. జిల్లాలోని వివిధప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమసమస్యలను జిల్లా అదనపుకలెక్టర్ ప్రతిమాసింగ్‌కు విన్నవిస్తూ అర్జీలను సమర్పిం చారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రజాసమస్యల సత్వరపరిష్కారంకోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధితశాఖల జిల్లా అధికారులు తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, వివిధ జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మండల తహసీల్దార్లు కలెక్టర్, సూపరింటెండెంట్లు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

-ఐటిశాఖ మంత్రి శ్రీధర్‌బాబు


ప్రమాణస్వీకారోత్సవ కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి శ్రీధర్‌బాబు

మహేశ్వరం, మార్చి 17, ప్రభాతవార్త:
రైతులసంక్షేమమే ప్రభుత్వధ్యేయమని రాష్ట్ర ఐటిశాఖమంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. సోమవారం మహేశ్వరం మండలకేంద్రంలోని మండలప్రజాపరిషత్ కార్యాలయంలో మహేశ్వరం మార్కెట్‌కమిటీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారంలో ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా ఐటిశాఖమంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ, దేశచరిత్రలో రెండులక్షల రుణమాఫీ చేసిన ఏకైకరాష్ట్రం తెలంగాణరాష్ట్రమన్నారు. రాబోయేకాలంలో పాలమూరుప్రాజెక్టు పూర్తవుతుందన్నారు. రైతుల త్యాగఫలితమే రంగారెడ్డిజిల్లాకు అధికపరిశ్రమలు వస్తున్నాయన్నారు. పరిశ్రమలకు భూములు ఇస్తున్న రైతాంగానికి కృతజ్ఞతలు తెలిపారు. అంతకుముందు నూతన పాలకవర్గం మహేశ్వరం మార్కెట్‌కమిటీ చైర్మన్‌గా సబావత్ కృష్ణనాయక్, వైస్‌చైర్మన్ చాకలియాదయ్య, డైరెక్టర్లు పుష్ప, కుమార్, యుగేందర్, ప్రశాంత్, సురేందర్, విష్ణువర్ధన్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, జావిద్, భిక్షపతి, పాంగు రంగారెడ్డి, యాదయ్య, కొత్త ధన్‌పాల్‌రెడ్డి, పిట్టల పాండు, డైరెక్టర్‌గా ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి, మాజీఎమ్మెల్యే కెఎల్‌ఆర్, కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి, మాజీ జడ్పి చైర్‌పర్సన్ తీగల అనితాహరినాథ్‌రెడ్డి, ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి, మహేశ్వరం తహసీల్దార్ సైదులు, జిల్లా మార్కెంట్‌కమిటీ అధికారి రియాజ్, కాంగ్రెస్‌పార్టీ సీనియర్‌నాయకులు దేప భాస్కర్, జంగారెడ్డి, పలువురు కాంగ్రెస్‌పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

శాండ్ బజార్లు ప్రజలకు ఉపయోగం

-ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్‌రెడ్డి రంగారెడ్డి

సాండ్ బజారును ప్రారంభిస్తున్న ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

రంగారెడ్డిజిల్లా ప్రతినిధి హైదరాబాద్, మార్చి 17, ప్రభాతవార్త:
ప్రభుత్వం ప్రజలవద్దకుచేరువలో భాగంగా ఇల్లుకట్టుకోవడానికి నాణ్యమైన ఇసుక అందించేందుకు ప్రజలకు సాండ్‌బజార్లు ఎంతో ఉపయోగపడుతాయని ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్‌రెడ్డి రంగారెడ్డి తెలిపారు. సోమవారం తెలంగాణరాష్ట్ర మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ అనిల్‌కుమార్ ఏరావత్‌తో కలిసి అబ్దుల్లాపూర్‌మెట్‌లో ప్రజలకు నాణ్యమైనధరలు అందుబాటులో ఉండేందుకు సాండ్‌బజార్‌ను మల్‌రెడ్డి రంగారెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, దళారులు వారి ఇష్టానుసారంగా రేట్లు పెంచుతూ మోసాలకు పాల్పడుతున్నారని దీనిని గమనించిన ప్రభుత్వం సన్న ఇసుక రూ.1600లకు అందేవిధంగా దొడ్డు ఇసుకకు రూ. 1600లకు చొప్పున 365 ఆన్‌లైన్‌లో బుక్ చేసినట్లయితే వారికి ఇసుకపంపడం జరుగుతుందని తెలిపారు. దళారులకు అవకాశంలేకుండా చట్టపరంగా అందరికీ తక్కువధరలకు ఇసుక లభిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో టిజిఎండిసి ఎండి సుశీల్‌కుమార్, ఏడి మైన్స్ నర్సింహారెడ్డి, బిల్డర్లు స్థానికులు, లారీ యజమానులు తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

-వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి

సైబర్ క్రైమ్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి

తాండూరు, మార్చి 17, ప్రభాతవార్త:
దోపిడీలు, దొంగతనాల కన్నా సైబర్ నేరాలే అత్యంత ప్రమాదకరమని, వ్యక్తిగత వివరాలను ఎవరితో పంచుకోవద్దని, సైబర్‌నేరాలపట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా వ్యవహరించాలని వికారాబాద్‌జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి తెలిపారు. సోమవారం తాండూరు పట్టణంలోని వినాయక కన్వెన్షన్‌హాల్‌లో తాండూరు డిఎస్పీ బాలకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో సైబర్‌నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. తాండూరు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సౌజన్యంతో రూపొందించిన సైబర్‌నేరాలపై అప్రమత్తత పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సిఐ సంతోష్‌కుమార్, రూరల్ సిఐ నగేష్,ఎస్ఐ నగేష్,ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ జయప్రసాద్,కార్యదర్శి అనిల్‌కుమార్,పోలీసుసిబ్బంది,వివిధకళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

రోడ్డుతవ్వింద్రు.. వదిలేసింద్రు!

పూడూరు, మార్చి 17, ప్రభాతవార్త:
రోడ్డుతవ్వింద్రు వదిలేసింద్రు. కనీసం పాదచారులు సైతం నడవలేనిస్థితిలో పల్లేరుకాయ ముళ్లవలె ఉన్న కంకరను పక్కకు తీయకుండా రోడ్డుపైనే చాపవలె పరిచి ఉంచింద్రు.దీంతో పలువాహనాలు పంక్చరై కిందపడిన సందర్భాలు కోకొల్లలు. అయినా అధికారయంత్రాంగంలో చలనంలేదన్న విమర్శలు ఈప్రాంత ప్రజలనుండి వినిపిస్తున్నాయి. ఇది ఎక్కడో కాదు. వికారాబాద్ జిల్లా పూడూరు మండలం పరిధిలోని వివిధ గ్రామాలకు వెళ్లే రహదారుల దుస్థితి. మండలం పరిధిలోని అంగడిచిట్టంపల్లి-లాల్‌పహాడ్ ఆర్‌అండ్‌బి బిటిరోడ్డును కంకల్‌నుండి అంగడిచిట్టంపల్లి గేట్ వరకు సుమారు ఆరున్నరకిలోమీటర్ల మరమ్మతులు చేపట్టేందుకు, పరిగిమండలం కాళ్లాపూర్‌కుచెందిన ఒకకిలోమీటర్ రోడ్డును కలుపుకొని డిఎంఎఫ్‌టికింద సుమారు రూ.1.50కోట్ల నిధులు గతంలో మంజూరి అయ్యాయి. ఇట్టి పనితోపాటు మన్నేగూడ నుండి కడ్మూర వరకు బిటిరోడ్డును పునఃనిర్మాణానికి రెండు సంవత్సరాలకింద నిధులను మంజూరీచేసి కాంట్రాక్టర్‌కు పనులను కూడా అప్పగించింది. సదరు కాంట్రాక్టర్ రోడ్డు నిర్మాణం చేపట్టేందుకు చెన్‌గోముల్ నుండి కంకల్ వరకు జెసిబిలతో గుంతలమయంగాఉన్న రోడ్డునుతవ్వితే తేలిన కంకరను లెవలింగ్‌కోసం రోడ్డుపైనే పరిచారు. పనులు కొనసాగుతున్న సమయంలోనే అసెంబ్లీ ఎన్నికలు రావడంతో అర్ధాంతరంగా మరమతుపనులు ఆగిపోయాయి. ఎన్నికల తరువాత చేపట్టాల్సిన పనులు ఏకారణం చేతనోగాని ఏడాదిన్నర గడుస్తున్నా తిరిగిప్రారంభించక ఎక్కడ వేసిన గొంగడి అక్కడనే ఉన్నది అన్న చందంగా మారింది. దీంతో రోడ్డుపై కంకర విరజల్లిన విధంగా ఉండడంతో ఈప్రాంతంగుండా వెళ్లే వాహనాల టైర్లకు కంకర గుచ్చుకొని పంక్చరైన సందర్భాలు చాలానే ఉన్నాయి. ద్విచక్ర వాహనదారులు కిందపడి తీవ్రగాయాలైన సందర్భాలు కోకొల్లలు. ఈరోడ్డుపై ఒకవాహనంవెంట మరో వాహనం వెళుతుంటే వేసవి సందర్భంగా రోడ్డుపై ఉన్న దుమ్ము, ధూళీ గాలికి ఎగసిపడడంతో ఎదురుగా వస్తున్న వాహనాలు కనిపించక ఒకదానికొకటి ఢీకొట్టిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. తెల్లటివస్త్రాలు ధరించిన ప్రయాణికులు ఒక్కసారి ఈరోడ్డుపై వెళితేచాలు దుమ్ముపడి గతకొన్ని రోజులుగా శుభ్రతపాటించనివారిగా తయారవుతారు. పాదచారులతోపాటు పొలాలకువెళ్లే రైతులుసైతం రోడ్డుపై నడవలేనిస్థితి.ఈరోడ్డులో వాహనాలను నడవాలంటే ప్రాణాలతో చెలగాటమాడినట్లేనని పలువురు వాహనదారులు భయాందోళనలకుగురవుతున్నారు. ఇప్పటికైనా ఈప్రాంతప్రజల సౌకర్యార్థం ఈరోడ్డు నిర్మాణపు పనులను వెంటనే చేపట్టేలా చర్యలు తీసుకోవాలని పలు గ్రామాల వాహనదారులు ప్రభుత్వ యంత్రాంగానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

ప్రజల సౌకర్యార్థం రోడ్డును వెంటనే నిర్మించాలి: బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు రయీస్ అహ్మద్‌ఖాన్
బిఆర్ఎస్ ప్రభుత్వహయాంలో మంజూరీ అయిన రోడ్డును అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటి వరకు నిర్మించకపోవడం శోచనీయం. హైద్రాబాద్-బీజాపూర్ జాతీయరహదారికి అంగడిచిట్టంపల్లిగేట్ నుండి లాల్‌పహాడ్ వరకు లింకు రోడ్డుగా ఉన్న ఆర్‌అండ్‌బి రోడ్డు చిట్టంపల్లి గేట్‌నుండి చెన్‌గోముల్ మీదుగా కంకల్‌వరకు గుంతలమయంకావడంతో గతంలో మరమ్మతుల కోసం నిధులు మంజూరీచేసి పనులు కూడా ప్రారంభించారు. అసెంబ్లీ ఎన్నికలు రావడంతో ఆగిపోయినపనులు ఇప్పటివరకు పునఃప్రారంభం కాలేదు. దీంతో పరిచి ఉన్న కంకరరోడ్డుపై వెళ్లే పలువాహనాలు కిందపడి ప్రయాణికులకు గాయాలు అయిన సందర్భాలు చాలా ఉన్నాయి. ఈ ప్రాంతప్రజల సౌకర్యార్థం ఈరోడ్డును ప్రభుత్వం వెంటనే నిర్మించాలి.

డబుల్‌రోడ్డుకు ప్రతిపాదనలు పంపాం: ఆర్‌అండ్‌బి ఎఇఇ మహేష్
అంగడిచిట్టంపల్లిగేట్‌నుండి కంకల్‌వరకు ఆర్‌అండ్‌బి బిటిరోడ్డు మరమ్మతు పనులకోసం గతంలో నిధులు మంజూరీ అయి కొంతమేర పనులు చేసింది వాస్తవమే. కాంట్రాక్టర్ నిర్లక్ష్యంవల్ల ఇప్పటివరకు ఆరోడ్డు మరమ్మతుపనులు పూర్తి కాలేదు.దీంతో ఇట్టిరోడ్డునుడబుల్‌రోడ్డుగా మార్చేందుకు ఇటీవలే ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాం. ప్రభుత్వంనుండి డబుల్‌రోడ్డు నిర్మాణానికి గ్రీన్‌సిగ్నల్ వచ్చినవెంటనే సదరు కాంట్రాక్ట్‌ను రద్దుచేస్తాం.

కంకరపై వెళ్లిన వాహనాలు పంక్చర్
పాదచారులు నడవలేనిస్థితి
అంగడిచిట్టంపల్లి-కంకల్ ఆర్‌అండ్‌బి రోడ్డు దుస్థితి

పూడూరు మండలం చెన్‌గోముల్-మేడిపల్లి కలాన్ గ్రామాల మధ్య త్రవ్వి విడిచిన ఆర్‌అండ్‌బి రోడ్డు

వికారాబాద్‌లో ఎన్‌సిసి యూనిట్‌ను ఏర్పాటుచేయాలి

కేంద్రమంత్రి సంజయ్‌సేత్‌కు చేవెళ్ల ఎంపి కొండ విశ్వేశ్వర్‌రెడ్డి వినతి

కేంద్ర రక్షణశాఖ సహాయమంత్రి సంజయ్‌సేత్‌ను కలిసి వివరిస్తున్న చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

వికారాబాద్, మార్చి 17, ప్రభాతవార్త:
చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని వికారాబాద్ జిల్లా కేంద్రంలో ఎన్‌సిసి యూనిట్‌ను ఏర్పాటు చేయాలని కోరుతూ..సోమవారం న్యూఢిల్లీలో రక్షణశాఖ సహాయమంత్రి సంజయ్‌సేథ్‌ను చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈసందర్భంగా విశ్వేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ, మారుమూల ప్రాంతమైన తాండూరు, వికారాబాద్, పరిగి, కొడంగల్, చేవెళ్ల నియోజకవర్గ విద్యార్థినీవిద్యార్థులకు ఎన్‌సిసి యూనిట్‌ను వికారాబాద్‌లో ఏర్పాటు చేయడం వల్ల ఎంతో ఉపయోగంగా ఉంటుందని పేర్కొన్నారు. అనేకమంది విద్యార్థినీవిద్యార్థులు ఎన్‌సిసి ద్వారా క్రమశిక్షణ, దేశభక్తి భావనతోపాటు ప్రభుత్వ ఉద్యోగాలకల్పనలోకూడా రిజర్వేషన్ పొందే అవకాశం ఉంటుందని కేంద్రమంత్రికి వివరించినట్లు తెలిపారు. జూలై 2024లోనే రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వికారాబాద్‌లో ఎన్‌సిసియూనిట్ ఏర్పాటుకోసం లేఖరాయడం జరిగిందని, రాష్ట్రప్రభుత్వంకూడా సానుకూలంగా స్పందించిందని ఆయన పేర్కొన్నారు. వికారాబాద్ మునిసిపల్ పరిధిలో ఉన్న శ్రీఅనంతపద్మనాభస్వామి కళాశాల ప్రాంగణంలోని భవనంలో, ఈయూనిట్ ఏర్పాటుచేయడానికి కళాశాల యాజమాన్యం సంసిద్ధత వ్యక్తంచేసిందని తెలిపారు. తెలంగాణ, ఎపి రాష్ట్రాల ఎన్‌సిసి డిప్యూటీ డైరెక్టర్ జనరల్‌కు లేఖ రాసిందని ఎంపి పేర్కొన్నారు. కేంద్ర రక్షణశాఖ సహాయమంత్రి కూడా ఈయూనిట్ ఏర్పాటుచేయడానికి సానుకూలంగా స్పందించారని పేర్కొన్నారు. చిరకాలంగా ఎదురుచూస్తున్న వికారాబాద్ ప్రాంతవాసుల కల నెరవేరబోతుందని కొండా విశ్వేశ్వర్‌రెడ్డి ఆశాభావం వ్యక్తంచేశారు.

అన్నారం వైజంక్షన్ సమీపంలో వ్యర్థాలకు అగ్నిప్రమాదం

-మంటలను అదుపుచేసిన అగ్నిమాపక సిబ్బంది

చెలరేగుతున్న మంటలు

షాద్‌నగర్, మార్చి 17, ప్రభాతవార్త:
ఫరూఖ్‌నగర్‌మండలం అన్నారం వైజంక్షన్ రోడ్డుసమీపంలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. సందర్శిని ఉడిపిహోటల్ వెనకగల వ్యర్థాలు, చెత్తా చెదారాలకు అకస్మాత్తుగా మంటలువ్యాపించాయి. మంటలు వేగంగా వ్యాపించడంతో చుట్టుపక్కల ఉన్నప్రజలు భయాందోళనకు గురయ్యారు. వెంటనే స్థానికులు ఫైర్‌స్టేషన్‌కు సమాచారం అందించడంతో వెంటనే అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికిచేరుకొని మంటలను అదుపుచేశారు. వేగంగా స్పందించిన ఫైర్‌సిబ్బంది సమయస్ఫూర్తితో మంటలను అదుపుచేయడంతో పెనుప్రమాదం తప్పింది. ఈఘటనలో ఎలాంటిప్రాణనష్టం సంభవించలేదు. అయితే వ్యర్థాలు పూర్తిగా కాలిపోవడంతో ఆస్తినష్టం సంభవించినట్లు ప్రాథమిక అంచనాలు వెలువడుతున్నాయి. అగ్నిప్రమాదానికిగల కారణాలపై విచారణ జరుపుతున్నామని, నిర్లక్ష్యంగా వ్యర్థాలు పారబోసినవారిపై తగినచర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. ఈఘటనపై స్థానికప్రజలు ఆందోళన వ్యక్తంచేశారు. వ్యర్థాలను నిర్లక్ష్యంగావేయడం, వాటిని సరిగ్గా తొలగించకపోవడమే ఈప్రమాదానికి కారణమని పేర్కొన్నారు. దీనిపై సంబంధిత అధికారులు తగినచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

కలెక్టరేట్ ప్రజావాణిలో ఫిర్యాదుల వెల్లువ

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మార్చి 17, ప్రభాతవార్త:
మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ గౌతమ్‌కు ఫిర్యాదులు పెద్ద ఎత్తున అందాయి. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో ప్రజావాణి కార్యక్రమం జరిగింది. జిల్లావ్యాప్తంగా 73 ఫిర్యాదులు, దరఖాస్తులు, వినతిపత్రాలు అందాయి. ఈసందర్భంగాజిల్లా కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ ప్రజావాణిలోకాకుండా మున్సిపాల్టీలు, మండల స్థాయి కార్యాలయాల్లో వచ్చే దరఖాస్తులను కూడా సంబంధిత జిల్లా అధికారులు స్వీకరించి వాటిని పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లా అధికారులు ప్రజావాణిలో వచ్చినవాటిని పెండింగ్‌లో పెట్టకుండా జాప్యం చేయకుండా పరిశీలించి పరిష్కరించి దరఖాస్తుదారులకు సమాచారం అందించాలని అధికారులను ఆదేశించారు. ఈప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, డిఆర్ఓ హరిప్రియ, పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు. కాగా, కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణిలో ఇటీవల జరిగిన కీసర స్నేహ మహిళా సొసైటీ ఎన్నికలపై విచారణ జరపాలని ఆసొసైటీ డైరెక్టర్లు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. అదేవిధంగా చౌదరిగూడ సిసి సమ్మయ్య, ఉషారాణిలపై కూడా పలు ఆరోపణలు ఉన్నట్లు పనితీరుపై, లావాదేవీలపై విచారణ నిర్వహించాలని పలువురు ఫిర్యాదు చేశారు. అదేవిధంగా గాజులరామారం ప్రభుత్వభూముల కబ్జాదారులపై కేసులు నమోదు చేయాలని ఆప్రాంతవాసులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ప్రజావాణిలో పాల్గొన్న కలెక్టర్ గౌతమ్‌కు జిల్లావ్యాప్తంగా పలు ఫిర్యాదులు అందాయి.

-పెండింగ్‌లో పెట్టకుండా ఫిర్యాదులను పరిష్కరించాలి
-మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్

కలెక్టర్ గౌతమ్‌కు ఫిర్యాదులు అందజేసిన దృశ్యం

ప్రజావాణి ఫిర్యాదులు సత్వరమే పరిష్కరించాలి

-జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

ఫిర్యాదులు స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

వికారాబాద్‌జిల్లా ప్రతినిధి, మార్చి 17, ప్రభాతవార్త:
ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదుల ఽ పెండింగ్‌లో ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపుకలెక్టర్ లింగ్యానాయక్ అధికారులను ఆదేశించారు. సోమవారం కల్లెక్టరేట్ సమావేశం హాలునందు ఏర్పాటుచేసిన ప్రజావాణి సందర్భంగా జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు 144 ఫిర్యాదులు సమర్పించారని పేర్కొన్నారు. ధరణికి సంబంధించిన భూసమస్యలు, ఆసరాపించన్లు, ఇరిగేషన్, భూ సర్వే ఇతర సమస్యలకు సంబంధించి దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. మండలాలకు సంబంధించిన పలుగ్రామాల ప్రజలు ఇచ్చిన భూసమస్యలపై ఫిర్యాదుల ఽ పరిశీలించారు. ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తిచేసి రిపోర్ట్ పంపించాలని అధికారులకు ఆదేశించారు. ప్రజావాణి ద్వారా వచ్చిన ఫిర్యాదుల ఽ పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పూర్తిచేయాలని ఆదేశించారు. భూసమస్యలకు సంబంధించిన ఫిర్యాదుల ఽ సంబంధిత అధికారులకు పంపి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని, ఫిర్యాదుదారులకు హామీ ఇచ్చారు. ఈసమావేశంలో అదనపు కలెక్టర్ (స్థానిక సమస్యలు) సుధీర్, ఆర్‌డిఓ వాసుచంద్ర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

దైవదర్శనానికి వెళ్లి కన్నుమూత

ఆమనగల్లు, మార్చి17, ప్రభాతవార్త:
కుటుంబంతో కలిసి దైవదర్శనానికి వెళ్ళిన యువకుడిని అనుకోనిరీతిలో మృత్యువు కబళించింది. అంగరంగవైభవంగా వివాహంచేసుకుని పట్టుమని మూడునెలలు గడవకముందే కన్నుమూయడంతో ఆకుటుంబంలో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి. సమీప బంధువుల కథనం ప్రకారం...ఆమనగల్లు పట్టణంలోని వెంకటేశ్వరకాలనీకి చెందిన జూలూరు నర్సింహ్మా దంపతులకు ముగ్గురు సంతానం. ఇద్దరు కూతుర్లు, కుమారుడు జూలూరు రాఘవేందర్ ఉన్నారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నాడు. గత డిసెంబర్ నెలలో రాఘవేందర్ వివాహం జరిగింది. కాగా అత్తవారితో కలిసి తన సతీమణితో రాఘవేందర్ తీర్థయాత్రలకు వెళ్ళాడు. అందులోభాగంగానే తమిళనాడురాష్ట్రంలోని అరుణాచలం దేవాలయాన్ని సందర్శించారు. ఈక్రమంలో హైదరాబాద్‌కు తిరుగుప్రయాణం అవుతున్న క్రమంలో అరుణాచలం వద్ద ఆదివారం మృత్యువు బైక్ రూపంలో రాఘవేందర్‌ను బలితీసుకుంది. వేగంగావచ్చిన బైక్ రాఘవేందర్‌ను బలంగా ఢీకొట్టడంతో తీవ్రగాయాలకుగురై ఘటనాస్థలంలోనే కన్నుమూసినట్లు సమీపబంధువులు తెలిపారు. కాగా యుక్తవయస్సులో కన్నుమూసిన రాఘవేందర్‌మరణవార్త అతనికుటుంబంలో తీరనివిషాదాన్నినింపింది. కుటుంబసభ్యుల రోదనలు అందరినీకంటతడిపెట్టించాయి. మాజీకౌన్సిలర్ తల్లోజు విజయ్‌కృష్ణ బాధితకుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢసానుభూతిని వ్యక్తంచేశారు.

చెరువులో ఈతకు వెళ్లి బాలుడు మృతి

దోమ, మార్చి 17, ప్రభాతవార్త:
చెరువులోకి ఈతకు వెళ్ళిన విద్యార్థి మృతిచెందిన సంఘటన మండలపరిధిలోని గోన్యానాయక్ తాండ సమీపంలోని చెరువులో జరిగింది. కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం తాండాకు చెందిన బాలాజీ స్నేహితులతో కలిసి ఆదివారం పాఠశాలకు సెలవు కావడంతో గ్రామ సమీపంలోని చెరువులో ఈతకు వెళ్ళాడు. విద్యార్థి సాయంత్రం వరకు ఇంటికి తిరిగి రాకపోవడంతో తమ కుమారుడి గురించి తల్లిదండ్రులు ఆరాతీసినా తోటి స్నేహితులు ఎలాంటి విషయం చెప్పలేదు. ఈవిషయంపై తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు కలిసి దోమ పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాలాజీ స్నేహితులను పోలీసులు ప్రశ్నించడంతో అందరం కలిసి ఈతకి వెళ్ళామని ప్రమాదవశాత్తు బాలాజీ నీటిలో మునిగిపోయినట్లు తోటి స్నేహితులు తెలిపారు. చెరువులో గుంతలు ఉండటంతో ఆదివారం రాత్రి పోలీసులు వెతకకుండా సోమవారం సహాయక చర్యలను చేపట్టగా ఉదయం బాలాజీ చెరువులో శవమై కనిపించటంతో బయటకు తీసారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని పర్గి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కుమారుడు చెరువులో పడి మృతి చె

హత్నూరలో మూడవరోజుకు చెరిన ఎంఆర్‌పిఎస్ దిక్షలు

హత్నూర మార్చి 17, ప్రభాతవార్త : ఎస్సీ వర్గీకరణపై చట్టబద్ధత చేసిన తరువాతనే గ్రూప్1 గ్రూప్2 గ్రూప్3 గ్రూప్4 ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు చేపట్టాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ చేపట్టిన దీక్షలు సోమవారం నాటికి మూడవ రోజుకు చేరుకున్నాయి. హత్నూర తాసిల్దార్ కార్యాలయం ముందు మండల ఎంఆర్పిఎస్ నాయకులు దీక్షలో పాల్గొన్నారు ముఖ్య అతిథిగా ఎంఎస్పి జిల్లా కార్యదర్శి గందగల్ల ప్రసాద్ మాదిగ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జీ నల్లొల్ల మొగులయ్య మాదిగ బక్కొళ్ల నర్సింలు మాదిగ ఎర్రోళ్ల రాజు మాదిగ ఉషనగాళ్ల ఎల్లేష్ మాదిగ దేవుళ్లపల్లి నల్లేష్ నల్లోళ్ళ అనిల్ కుమార్ కోణంపేట సురేష్ మాదిగ పాల్గొన్నారు.

వట్‌పల్లిలో సిసి రోడ్డు పనులు ప్రారంభం

వట్‌పల్లి, మార్చి 17, ప్రభాతవార్త: మండల కేంద్రంలో బీటీరోడ్డు నుండి వెంకటఖాజా చిష్తి దర్గ వరకు సోమవారం రోజు సీసీ రోడ్డు ప్రారంభించిన ప్రతాప్ రమేష్ జోషి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్య శాఖ మంత్రి దామోదార్ రాజనర్సింహ గారి ఆదేశానుసారం ఎన్ ఆర్ ఈజీఎస్ నిధులతో 15 లక్షల రూపాయలు సీసీ రోడ్డు పనులు చేస్తున్నామాని అన్నారు. వట్‌పల్లి మండలంలోని అన్ని గ్రామాలలో సీసీ రోడ్డు పనులు మంత్రి అదేశానుసారం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో హసేన్ దాస్ చిష్తి (ముకుందరావు చిష్తి), కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపిపి విఠల్, గ్రామ అధ్యక్షులు దిగంబర్‌రావు, నాయకులు శ్రీకాంత్ రెడ్డి, కుతుబ్ మియ, సంగరెడ్డి, హబిబోద్దిన్, పెద్దన్న, గోపాల్ రెడ్డి, అశోక్ గౌడ్, నర్సింహగౌడ్, శ్రీనివాస్ రెడ్డి, ప్రవీణ్, వెంకట్‌రావు, గోపాల్ గౌడ్, భూమయ్య చిష్తి, గంగరామ్, ఇస్మయిల్ మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ఇబ్రహింపూర్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

మునిపల్లి, మార్చి 17, ప్రభాతవార్త: మండల పరిధిలోని పైలెట్ గ్రామమైన ఇబ్రహింపూర్‌లో సోమవారం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి, సిసి రోడ్డు వేసేందుకు, మంచినీటి బోర్ వెల్ తదితర పనులకు మార్కెట్ కమిటి చైర్మన్ సుధాకర్‌రెడ్డిలు పూజా కార్యక్రమాలు నిర్వహించి పనుల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. కార్యక్రమంలో ఎంపిడిఓ హరినందన్‌రావు,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సతీష్ కుమార్, మాజీ ఎంపిపి అధ్యక్షులు రాంరెడ్డి, నాయకులు బాబూపాటిల్, వెంకట లక్ష్మారెడ్డి, సంగమేశ్వర్, అశోక్, షేక్ అలీ,పాండు, వీరన్న, ప్రేమ్‌కుమార్, ఎల్ కుమార్, ఎల్ సామిల్, సుధాకర్, శ్రీశైలం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రంగనాయక అంబికా నూతన ఫంక్షన్ హాల్ ప్రారంభం

కొల్చారం, మార్చి 17 ప్రభాతవార్త: నూతనంగా ఏర్పాటు చేసిన రంగ నాయక అంబికా మినీ ఫంక్షన్‌హాల్ దినదినాభివృద్ధి చెందాలని, అలాగే శుభకార్యాలు చేసుకొనే ఈ ప్రాంత ప్రజలకు ఎంతో సౌలభ్యంగా ఉటుందని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులుగౌడ్ అన్నారు. సోమవారం రంగంపేట గ్రామంలో ప్రొఫైటర్స్ బండి సుజాత రమేష్, కొమ్ముల రవీందర్ గౌడ్‌లు నూతనంగా రంగనాయక అంబికా మినీ ఫంక్షన్ హాల్‌ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్, టీపీసీసీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఆవుల రాజిరెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పూజలో పాల్గొన్నారు. అనంతరం రాజిరెడ్డి, ఆంజనేయులుగౌడ్, మల్లేశం గౌడ్‌లను నిర్వాహకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లేష్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు గోవర్ధన్, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి మారెల్లి అనిల్, రంగంపేట గ్రామ శాఖ అధ్యక్షులు గొండ కృష్ణ, సంగాయిపేట మాజీ సర్పంచ్ బద్యా నాయక్, శ్రీశైలం, నాయకులు పీఏసీఎస్ డైరెక్టర్ దుర్గేష్ గౌడ్, రమేష్, బీసీ సెల్ నాయకులు వెంకట్ గౌడ్, కొమ్ముల రవీందర్ గౌడ్, బండి సుజాత రమేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వురడి విజయ్, గాండ్ల కృష్ణ,గోవర్ధన్ రెడ్డి, జంగిటి పాల్గొన్నారు.

తొలి దళిత సాహిత్య ఉద్యమ కవి దున్న ఇద్దాసు

చిక్కడపల్లి, మార్చి 17 ప్రభాతవార్త: సాహిత్యం,సంస్కృతిని, సామాజిక సమైక్యత కోసం కృషి చేసిన మహనీయులలో అగ్రగణ్యుడు దున్న ఇద్దాసు అని శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం పూర్వ వైస్ చాన్స్‌లర్ పద్మశ్రీ ఆచార్య కొలకలూరి ఇనాక్ అన్నారు. సోమవారం ఎందరో మహానుభావులు మధురస్మృతులలో భాగంగా తొలి దళిత కవి, తెలంగాణ వేమన దున్న ఇద్దాసు సంస్మరణ సభ సోమవారం త్యాగరాయగానసభలోని కళా సుబ్బారావు కళావేదికలో గానసభ నిర్వహణలో అధ్యక్షుడు కళా విఎస్. జనార్ధన మూర్తి అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన ఆచార్య కొలకలూరి ఇనాక్ మాట్లాడుతూ ఆచార్య బిరుదురాజు రామరాజు వంటి పరిశోధకులు ఇద్దాసును మాదిగ మహాయోగిగా కీర్తించారని, సుంకిరెడ్డి నారాయణరెడ్డి వంటి చరిత్రకారులు, సాహిత్య చరిత్ర రచయితలు ఇద్దాసును తొలి దళిత కవిగా గుర్తించారని అన్నారు. అచల యోగిగా, సంకీర్తనాకారుడి గా, తత్వ కవిగా, ప్రసిద్ధుడైన దున్న ఇద్దాసు అట్టడుగు కులాల్లో చైతన్యానికి బాటలు వేసిన మహనీయుడు అని కీర్తించారు. కార్యక్రమంలో కళాపోషకులు వడ్లకొండ వెంకట్ రావు, నటులు జంగయ్య గౌడ్, గాన సభ కమిటీ సభ్యుడు బండి శ్రీనివాస్ పాల్గొన్నారు.

వీధిదీపాల వ్యవస్థను ఆధునీకరించేందుకు ప్రత్యేక చర్యలు

-గాంధీనగర్ కార్పొరేటర్ పావనీ వినయకుమార్

చిక్కడపల్లి, మార్చి 17 ప్రభాతవార్త: గాంధీనగర్ డివిజన్‌లో వీధిదీపాల వ్యవస్థను ఆధునీకరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు స్థానిక కార్పొరేటర్ ఎ. పావనీ వినయకుమార్ అన్నారు. సోమవారం జవహర్ నగర్ కమ్యూనిటీ హాల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన నూతన ఐ మాక్స్ లైట్ ను కార్పొరేటర్ ప్రారంభించారు. డివిజన్‌లో వీధిదీపాల వెలగని పరిస్థితిపై స్థానికుల ఫిర్యాదు మేరకు కార్పొరేటర్ సంబంధిత అధికారుల సమన్వయంతో సుమారు 50 కి పైగా నూతన స్ట్రీట్ లైట్స్ ను సిబ్బంది ద్వారా ఏర్పాటు చేయించారు. ముందుగా సమస్య తీవ్రంగా వున్నచోట స్ట్రీట్ లైట్స్ ఏర్పాటుతో పాటు మరికొన్ని చోట్ల డార్క్ స్పాట్స్ ను గుర్తించి వెంటనే లైట్ లు ఏర్పాటు చేయిస్తున్నమని కార్పొరేటర్ తెలిపారు. స్ట్రీట్ లైట్స్ తోపాటు అవసరమున్న చోట ఐ మాక్స్ లైట్ లను సైతం ఏర్పాటు చేయిస్తున్నమని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్, డివిజన్ అధ్యక్షులు వి.నవీన్ కుమార్, బీజేపీ నేతలు,ఆకుల సురేందర్,జ్ఞానేశ్వర్, అరుణ్ కుమార్,ప్రశాంత్ మరియు స్ట్రీట్ లైట్స్ సర్కిల్ డిప్యూటీ ఇంజనీర్ అశోక్ కుమార్,సిబ్బంది బాలు నాయక్, రాజు నాయక్ పాల్గొన్నారు.

సామాజిక సేవలో కన్జుమర్ రైట్స్ ఆర్గనైజేషన్

తార్నాక, మార్చి 17 ప్రభాతవార్త : సామాజిక కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరు పాలుపంచుకోవాలని ప్రముఖ సంఘసేవకులు, టెంపుల్ కమిటీ ప్రతినిధి వంజరి ముత్తయ్య, టీఆర్ఎస్ సీనియర్ నాయకులు, కన్జుమర్ రైట్స్ ఆర్గనైజేషన్ గ్రేటర్ కార్యదర్శి మధుబాబు పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం ప్రతి సంవత్సరం మాదిరిగానే తార్నాక డివిజన్‌లో రద్దీగా ఉండే కూడళ్లలో సోమవారం చలివేంద్రాన్ని మధుబాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎండాకాలంలో బాటసారులు మంచినీరు లేకపోవడంతో ఎంతో ఇబ్బందులకు గురౌతుంటారని వారిని దృష్టిలో ఉంచుకొని ఇలాంటి సేవా కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు శ్రీరాం శివకుమార్, టీఆర్ఎస్ నాయకులు చింతల కృష్ణ స్వామి, కృష్ణమూర్తి, శంకర్, యుగెందర్, జంపాల సత్య, కుమార్, వినోధ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

విఎన్ఆర్ విజేఐఈటీలో సిన్టిలేషన్ 25 ప్రారంభం..

నిజాంపేట్, మార్చి 17, ప్రభాతవార్త

ప్రగతినగర్లోని విఎన్ఆర్ విజ్ఞానజ్యోతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ ప్రాంగణంలో సిన్టిలేషన్జ్ 25 పేరిట రెండు రోజుల పాటు జరగనున్న వార్షిక సాంస్కృతి కోత్సవం సోమవారం ప్రారంభమైంది. ఈ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా ప్రముఖ తెలుగు చలనచిత్ర నిర్మాత సాహు గారపాటి, గౌరవ అతిథిగా తెలుగు చలనచిత్ర నృత్యదర్శకురాలు ఆనీ మాస్టర్ పాల్గొన్నారు. భగవంత్ కేసరి, లైలా, మజిలీ వంటి తెలుగు చలనచి త్రాల నిర్మాత, కళాశాల పూర్వవిద్యార్థి కూడా అయిన ముఖ్య అతిథి సాహు గారపాటి మాట్లాడుతూ కళాశాలలో ఈ సన్నాహాలు చూస్తుంటే సుమారు పాతికేళ్ళ క్రితం ఇదే కళాశాలలో తాము విద్యార్థులుగా నిర్వహించిన ఫెస్ట్ గుర్తుకువస్తుందని అన్నారు. అప్పటి అధ్యాపకులు కొంత మంది ఇప్పటికీ ఉండి అన్నీ నిర్వాహణ కార్యక్రమాలు చూసుకుంటూంటే ఆశ్చర్యము, ఆనందము కలుగుతున్నాయన్నారు. గౌరవ అతిథి ఆనీ మాస్టర్ మాట్లాడుతూ తన నేపథ్యం హైదరాబాద్లోనే మొదలైందని, 450కి పైగా పాటలకు నృత్యాలు సమకూర్చానని, ప్రయత్నమైనా చేయకుంటే గెలుపు దరి చేరదని చెబుతూ పాఠ్యేతర రంగాల్లో ఆసక్తి ఉన్నవారు ఓటమికి భయపడకుండా కృషి చేయాలని సలహా ఇచ్చారు. ప్రధానాధ్యాపకులు ఆచార్య డా.సి.డి నాయుడు మాట్లాడుతూ విద్యార్థులు వ్యక్తిత్వ వికాసానికై కృషి చేయాలని, తమకు మక్కువ ఉన్న రంగాన్ని లక్ష్యంగా ఎంచుకొని ముందుకు సాగాలని సూచించారు. సంచాలకులు ఆచార్య డా. చెన్నకేశవరావు ప్రసంగిస్తూ విద్యార్థి దశలో విద్యతో పాటు పాఠ్యేతరాంశాలు కూడా ఎంతో ముఖ్యమైనవని, ఆయా రంగాల్లో ఆసక్తిని పెంపొందించుకోవడంలో కళాశాలలోని సాంస్కృతిక కూటములు ఎంతో సహాయపడుతున్నాయని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల పరిచయాలు పెంచుకోవడానికి ఉపయోగపడతాయి అన్నారు. విద్యార్థి పురోగతి డీన్ ఆచార్య డా. వై. పద్మశాయి మాట్లాడుతూ కళాశాలలో ఉన్న వివిధ సాంస్కృతిక కూటములు, వాటిలో విద్యార్థుల పాత్రను వివరించారు. సిన్టిలేషన్జ్ 25 పేరిట సాంస్కృతికోత్సవాన్ని నిర్వహించడానికి సహాయపడుతున్న అధ్యాపక, విద్యార్థుల సమన్వయకర్తలను అభినందించారు. ఈ సందర్భంగా కళాశాలలోని వివిధ విద్యార్థి కూటములు నిర్వహించిన కార్యక్రమాలు, పాల్గొన్న పోటీల వివరాలతో వార్షిక నివేదికను విద్యార్థి పురోగతి డీన్ సభకు సమర్పించారు. ఈ ప్రారంభోత్సవ వేడుకలో కళాశాలలోని "నృత్య తరంగ్" విద్యార్థి కూటమి సభ్యులు శాస్త్రీయ నృత్యప్రదర్శనతో ఆహూతులకు స్వాగతం పలికారు. ఈ సాంకృతికోత్సవంలో భాగంగా సంగీతం, నృత్యం, సాహిత్యం, భాష, ఫిల్మ్మేకింగ్ వంటి వివిధ కళారీతులలో ఆయా విద్యార్థి కూటములు పోటీలను నిర్వహించాయి.

సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థినులు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి

-సీపిఐ నాయకులు ఈటి నర్సింహ్మ

తార్నాక, మార్చి 17 ప్రభాతవార్త : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు క్రీడలకు అధిక ప్రాధాన్యత,నిధులు ఇవ్వాలని భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, ఏఐవైఎఫ్ రాష్ట్ర నిర్మాణ బాధ్యులు ఈటీ. నర్సింహా డిమాండ్ చేశారు. ఏఐవైఎఫ్ హైదరాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో భగత్ సింగ్ రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 94వ వర్ధంతి ని పురస్కరించుకుని ఉస్మానియా విశ్వవిద్యాలయం లోని క్రికెట్ గ్రౌండ్లో చివరి రోజు ఏర్పాటు చేసిన భగత్ సింగ్ మెమోరియల్ టోర్నమెంట్ కు వారు అతిధిగా హాజరయ్యారు.ఐదవ రోజు పోటీలలో పాల్గొన్న క్రీడాకారులకు కరచాలనం చేసి అభినందించారు.ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాట్లాడుతూ... మన దేశంలో క్రీడల్లో రాజకీయ జోక్యం, వివక్షత వంటి కారణాల వలన క్రీడలకు అన్యాయం జరుగుతుందన్నారు. క్రీడలను స్వతంత్రంగా నడిపించాలని వారు డిమాండ్ చేశారు. అదే విధంగా కాంగ్రెస్ పార్టీ నేత, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. రాష్ట్రంలో క్రీడా యూనివర్సిటీ స్థాపన ద్వారా క్రీడలకు, క్రీడాకారులకు మరింత ప్రాధాన్యత ద్వారా ఒలింపిక్స్ లో పతకాల సాధించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు.భగత్ సింగ్ పేరిట క్రికెట్ నిర్వహించిన ఏఐవైఎఫ్ బృందాన్ని వారు అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ మాజీ జాయింట్ రిజిస్ట్రార్ ఎల్లేష్, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి ఎస్. బోస్, సీపీఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఛాయా దేవి, సక్రిభాయి, ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ, కల్లూరు ధర్మేంద్ర, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, కార్యదర్శి మణికంఠ రెడ్డి, పుట్ట లక్ష్మణ్, రాష్ట్ర సహాయ కార్యదర్శి గ్యారా నరేష్, ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సత్య ప్రసాద్ ,ఏఐవైఎఫ్ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి నెర్లకంటి శ్రీకాంత్, ఏఐ వై ఎఫ్ హైదరాబాద్ జిల్లా కార్యవర్గ సభ్యులు మాజీద్, కళ్యాణ్, అనిల్ ,హేమంత్, బాలు, విజయ్,మహేష్ పాల్గొన్నారు.ఏఐవైఎఫ్ హైదరా బాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన భగత్ సింగ్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ లో ఖైరతాబాద్ కు చెంది న ఏవి కళాశాల జట్టు విజేత కాగా, ఈసీఐఎల్ కు చెందిన వసుంధర జట్టు రన్నరప్‌గా ఉన్నారు. విజేతలకు ట్రోఫీలు అందజేశారు.

ఏఐవైఎఫ్ ముగింపు క్రీడా పోటీలకు హాజరైన ఎమ్మెల్సీ బల్మూరీ వెంకట్.... సీపిఐ నాయకులు ఈటి నర్సింహ్మ

అసెంబ్లీలో వర్గీకరణ బిల్లుతో మాలలకు బ్లాక్ డే : వడ్డమూరి

సైఫాబాద్, మార్చి 17 ప్రభాతవార్త: అసెంబ్లీలో ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి అమోదించిన రోజు దళితులకు, ప్రదానం మాల సామాజిక వర్గానికి చీకటి రోజు (బ్లాక్ డే) అని దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షుడు వడ్డమూరి కృష్ణస్వరూప్ ఆరోపించారు. సోమవారం పార్టీ కార్యాలయంలో ముఖ్యమైన నాయకులు అత్యవసరంగా సమావేశమై నిరసన వ్యక్తం చేశారు. దళిత కులాలకు సంబంధించిన వర్గీకరణ అంశంపై విస్తృతంగా చర్చించకుండా అసెంబ్లీ అమోదించడంతో రాజ్యాంగం ఖూనీ అయ్యిందని ఆందోళన వ్యక్తం చేశారు. అసెంబ్లీలోని అన్ని దోపిడీ కుల పార్టీలు దళితులను అణిచివేయడం కోసం ఐక్యమైయ్యారని ఆరోపించారు. తప్పులు తడకగా ఉన్న షమీమ్ అక్తర్ కమిషన్ ఇచ్చిన నివేదికను కనీసం చర్చించకుండా రేవంత్‌రెడి ప్రభుత్వం బిల్లును అమోదించి మేజార్టి దళిత కులాలకు తీవ్రంగా అన్యాయం చేసిందని ఆయన ధ్వజమెత్తారు. వర్గీకరణ బిల్లును అమోదించడం వెనుక రాజకీయ, సామాజిక కుట్ర ఉందని ఆరోపించారు. మాలల భవిష్యత్తును దెబ్బతీ యడానికి రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన ద్రోహానికి ఆ పార్టీని బొంద పెట్టాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఏకపక్షంగా తీసుకున్న రాజ్యాంగ వ్యతిరేక చట్టాలపై హైకోర్టు, సుప్రీం కోర్టులలో సవాల్ చేస్తామని వడ్లమూరి హెచ్చరించారు.ఈ సమావేశంలో మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు వి.ఎల్. రాజు, పార్టీ జాతీయ, రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న వడ్లమూరి కృష్ణస్వరూప్

మానసిక ఆరోగ్యంలో పౌష్టికాహారానిదే కీలకపాత్ర

-వ్యవసాయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ విద్యాసాగర్

అత్తాపూర్ మార్చి17,ప్రభాతవార్త : మనిషి శారీరక, మానసిక ఆరోగ్యంలో పౌష్టికాహారానిదే కీలకపాత్ర అని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ జి .ఈ .సి హెచ్ విద్యాసాగర్ అభిప్రాయపడ్డారు. నేడు అధిక పురుగుమందుల వినియోగం వల్ల కూరగాయలు కూడా కలుషితం అవుతున్నాయని అన్నారు. తద్వారా అనేక దుష్పలితాలు సంభవిస్తున్నాయన్నారు. అందుకే ఆహారం విషయంలో అనేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం సెంటర్ ఫర్ అడ్వాన్సుడ్ ఫ్యాకల్టీ ట్రైనింగ్ ఇన్ కమ్యూనిటీ సైన్స్, పోస్ట్ గ్రాడ్యుయేట్ రీసర్చ్ సెంటర్ 21 రోజుల పాటు నిర్వహించిన శిక్షణ ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. మానసిక మరియు పోషకాహార నాణ్యతలు, వ్యక్తి వికాసం పై ఉండే ప్రభావం అన్న అంశంపై నిర్వహించిన ఈ శిక్షణ కార్యక్రమంలో వివిధ రాష్ట్రాల వ్యవసాయ, ఉద్యాన విశ్వవిద్యాలయాల బోధనా సిబ్బంది పాల్గొన్నారు. మారుతున్న పరిస్థితుల వల్ల నేడు ప్రతి ఇంటిలోనూ మానసిక సమస్యలు వస్తున్నాయని రిజిస్ట్రార్ అన్నారు. అలాగే ఉబకాయం వంటి సమస్యలు సర్వసాధారణం అయ్యాయన్నారు. ఈ తరుణంలో ఇటువంటి శిక్షణ కార్యక్రమాలు చాలా ఉపయోగం అని విద్యాసాగర్ అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలోని వ్యవసాయదారుల్లో సుమారు 68 శాతం సన్న, చిన్నకారు రైతులేనని ఈ కార్యక్రమం గెస్ట్ ఆఫ్ హానర్, పిజేటీఎయూ ప్లానింగ్ అండ్ మానిటరింగ్ సెల్ డైరెక్టర్ డాక్టర్ టి. శశికళ అన్నారు. ఆ కుటుంబాల్లోనే పౌష్టికాహార లోపం ఎక్కువగా ఉంటుందని ఆమె వివరించారు. అటువంటి వారికి కౌన్సెలింగ్ చాలా అవసరం అని శశికళ అన్నారు. ఈ సందర్భంగా శిక్షణ ముగించుకున్న వారందరికీ రిజిస్ట్రార్ పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో పిజేటీఎయూ కమ్యూనిటీ సైన్స్ డీన్ డాక్టర్ విజయలక్ష్మి, క్యాప్ట్ సంచాలకులు డాక్టర్ టి. సుప్రజ, కోర్సు నిర్వహణ బాధ్యులు డాక్టర్ పి. శ్రీదేవి, డాక్టర్ పి. జానకి శ్రీనాథ్ , డాక్టర్ జి. స్వరూప రాణి తదితరులు పాల్గొన్నారు.

రాజభూపాల్ గౌడ్‌ను వరించిన జిల్లా బిజెపి అధ్యక్ష పదవి

-సంఘ సిద్ధాంతాలు,పట్టుదలయే మెట్లుగా చేసుకొని అంచలంచలుగా ఎదిగిన రాజు భూపాల్ గౌడ్

శంషాబాద్ మార్చ్ 17, ప్రభాతవార్త :

రంగారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడిగా శంషాబాద్ మండలం పాలమాకుల గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ నియమితులయ్యారు. తెలంగాణ రాష్ట్రంలో అత్యంత ప్రాధాన్యత కలిగిన రంగారెడ్డి జిల్లా అధ్యక్ష పదవి కోసం పార్టీలో తీవ్ర పోటీ నెలకొన్నది. అనేకమంది అతిరథ మహారాజులు ప్రయత్నం చేసినప్పటికీ దానిని పంతంగి రాజభూపాల్ గౌడ్ దక్కించుకున్నారు. రాష్ట్రీయ స్వయంసేవ ఒక సాంగ్తో విడదీయరాని అనుబంధం ఉన్న రాజగోపాల్ బాల్యదశ నుండి అందులో కొనసాగుతున్నారు. పాలమాకుల గ్రామపంచాయతీ బిజెపి అధ్యక్షుడిగా సభ్యుడుగా రాజకీయ జీవితాన్ని ప్రారంభించిన ఆయన అంచలంచలుగా ఎదుగుతూ 2009లో రాజేంద్రనగర్ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా పోటీ చేశారు. రాజగోపాల్ గౌడ్ తో పాటు ఆయన తల్లి. భార్య సుష్మా గౌడ్ గ్రామ సర్పంచులు గా కొనసాగారు. ఆయన శంషాబాద్ మండల పరిషత్ ఉపాధ్యక్షుడిగా ఐదు సంవత్సరాలు సేవలు అందించారు. ఇటీవల కాలంలో బిజెపి అధ్యక్ష పదవికి తీవ్ర పోటీ నెలకొన్న నేపథ్యంలో పార్టీ అధిష్టానం రాజగోపాల్ గౌడ్ కు బాధ్యతలు అప్పగించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి

నర్సాపూర్, మార్చి 17, ప్రభాతవార్త : మండల పరిధిలోని ఎల్లాపూర్ గ్రామంలో ఆదివారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు గ్రామంలోని అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేశారు.ఈ మేరకు అంబెద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ విషయమై గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందించగా సీఐ జాన్‌రెడ్డి ,ఎస్ఐ లింగం, ఎంపీడీవో మధులత లు ఎల్లాపూర్ గ్రామాన్ని సందర్శించి అంబేద్కర్ విగ్రహాన్ని పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఈ గ్రామంలో అంబెద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను త్వరలో పట్టుకొని చర్యలు తీసుకుంటామని అన్నారు ఈ సంఘటనను తెలుసుకున్న దళిత సంఘాల నాయకులు ఆల్ ఇండియా సమత సైనికులు రాష్ట్ర ఉపాధ్యక్షులు నర్సింగ్ రావు, బీఎస్పీ నాయకులు శాంతా కుమార్, జనార్దన్‌గౌడ్, సార రవిగౌడ్, నరసింహులు, పవన్ కుమార్, సత్యంలు ఎల్లాపూర్ గ్రామాన్ని సందర్శించి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగుల పై క్రిమినల్ కేసు పెట్టాలని అన్నారు. భారత రాజ్యాంగ కర్త, బారత రత్న డాక్టర్ బీఆర్ అంబెద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేయడం హేయమైన చర్య అన్నారు. దుండగుల పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సత్తారం ప్రవీణ్, ఉపాధ్యక్షులు నర్సింలు, దుర్గయ్య స్వామి, దుర్గ, శ్రీశైలం, శేఖర్, సుధాకర్, ప్రసాద్, శ్రీనివాస్, శ్రీకాంత్, వెంకటేష్, నర్సింలు, మల్లేశం, ప్రకాష్, శ్రీశైలం, ప్రభాకర్, సురేష్, యాదగిరి, యాదయ్య గ్రామస్తులు తదితరులు ఉన్నారు

కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపిన పాలిటెక్నిక్ విద్యార్థినిలు

సంగారెడ్డి మున్సిపాలి మార్చ్ 17 ప్రభాతవార్త : సంగారెడ్డి పాలిటెక్నిక్ కళాశాలలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి సిఎస్ఆర్ నిధులుకేటాయించి నందుకు విద్యార్థులు సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ని క సి పుష్పగుచ్చం ఇచ్చి కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ను, సంగారెడ్డి గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీమతి .పి. జానకి దేవి, ఆధ్వర్యంలో విద్యార్థులు కలిసి అభినందనలు తెలిపారు.సిఎస్ఆర్ నిధులతో కళాశాలలో సిసి రోడ్డు నిర్మాణం, తాగునీటి సౌకర్యానికి ఆర్వో ప్లాంట్ నిర్వహణ, అభివృద్ధికి నిధులు ఇచ్చినందుకు విద్యార్థులు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తుకు ప్రయోజనకరమైన ప్రతి అంశాన్ని ప్రాధాన్యతగా తీసుకుని చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో హెచ్ ఓ డి, ఈఈ, ఈ సెక్షన్ వి. ఇందిరా ప్రియదర్శిని. జనరల్ సెక్షన్ హెచ్ఓడి ఎస్ఎన్ పద్మావతి, ఈసీసెక్షన్ ఇంచార్జ్ హెచ్ఓడి విద్యాసాగర్ . డిపార్ట్మెంట్ మరియు. హాస్

సిసి కెమెరాలతో నేరాలు అరికట్టవచ్చు : ఎస్ఐ అనిత

ధారూరు, మార్చి 17, ప్రభాతవార్త: గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వల్ల నేరాలు అరికట్టే అవకాశం ఉందని ఎస్ఐ అనిత అన్నారు. ఆదివారం సాయంత్రం మండల పరిధిలోని మొమిన్‌కుర్ధు గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటుపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలు, దొంగతనాల నివారణకు రోడ్డు ప్రమాదాల్లో వాహనాల ం గుర్తించేందుకు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. సైబర్ క్రైమ్, మహిళా భద్రత, రోడ్డు భద్రత, డయల్ 100 సైతం అవగహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సిసి రోడ్డు పనులు ప్రారంభం

సిసి రోడ్డు పనులు ప్రారంభిస్తున్న నాయకులు

మర్పల్లి మార్చి 17 ప్రభాతవార్త : మర్పల్లి మండల కేంద్రంలో సోమవారం నాడు 20లక్షల రుపాయలవ్యాయంతో సీసీ రోడ్లనిర్మాణ పనులకు పూజలు నిర్వహించి పనులు ప్రారంబించారు. కాంగ్రేస్ బ్లాక్2 అధ్యక్షులు కృష్ణారెడ్డి, మార్కెట్‌చైర్మన్ మహేంద్రరెడ్డి, జిల్లా ఉపాధ్యలు రవెందర్, మదుగు రామేశ్వర్, మండల మహిళ అధ్యక్షురాలు సింగురి లక్ష్మి, పసియోదిన్‌లు మట్లాడుతూ కాంగ్రేస్ ప్రభుత్వ హయంలో స్పీకర్ గడం ప్రసాద్‌కుమార్ ఆదేశాల మేరకు ప్రతి గ్రామానికి లక్షలాది రూపాయల వ్యయంతోసిసి రోడ్ల నిర్మానం పనులు సాగుతున్నాయని అన్నారు. కాంగ్రేస్ ప్రభుత్వ హాయంలో ప్రజా సంక్షేమంతో పాటు గ్రామాల అభివృద్ధికి పెద్ద పీటవేయడంజరిగిందనివారు అన్నారు. ఈసమావేశంలో శేకర్‌యాదవ్ ,ఉప్పరి నాగేష్, మధుకర్‌రెడ్డి, నర్సింలుయాదవ్, సింగూరి అశోక్, యుత్ కాంగ్రేస్ అధ్యక్షులు అడ్డు, సర్వేశ్వర్, రంగారెడ్డి, పాండు, పాల్గొన్నారు.

త్యాగానికి నిదర్శనం ఎమ్మార్పీఎస్ ఉద్యమం

8వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్షలు

షాద్‌నగర్, ప్రభాతవార్త,మార్చి 17 : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపన అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ తన జీవితాన్ని త్యాగం చేసి ఎలాంటి పదవులు, టికెట్లు ఆశించకుండా ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొని మాదిగల కోసం పోరాడడం వల్లనే ఎమ్మార్పీఎస్ ఉద్యమం నిలబడిందని దానివల్లనే ఎస్సీ వర్గీకరణ స్వప్నం సాకారం అవుతుందని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పెంటనోళ్ల నరసింహ్మ మాదిగ అన్నారు. పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఎస్సీ వర్గీకరణ అమలు కోసం చేపట్టిన రిలే నిరాహార దీక్షలు సోమవారంతో 8వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా నరసింహ్మ మాదిగ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ మాదిగల 70 ఏళ్ల ఆకాంక్ష అని, వర్గీకరణ లేకపోవడం వల్లనే మాదిగ జాతి విద్య, ఉద్యోగాల్లో తీవ్రంగా నష్టపోయిందని అన్నారు.

వర్గీకరణ ఉద్యమాన్ని దెబ్బతీయడానికి పాలకులు ఎన్నో కుట్రలు పన్నారని, వాటన్నిటినీ చేదించి ముపై ఏళ్లుగా ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని మందకృష్ణ కాపాడారని అన్నారు. కొందరు జాతి ద్రోహులు పాలకుల ఎంగిలి మెతుకులకు ఆశపడి మందకృష్ణ మాదిగపై విమర్శలు చేస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ఇచ్చిన మాటకు కట్టుబడి అన్ని ఉద్యోగ నోటిఫికేషన్‌లకు ఎస్సీ వర్గీకరణ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. వెంటనే అసెంబ్లీలో బిల్లు ఆమోదించి అమలులోకి తీసుకుం టావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కల్లెపల్లి బాల్‌రాజ్ మాదిగ, ఎన్కెపల్లి సుదర్శన్ మాదిగ, ఎంఎస్ఎఫ్ తాలుకా నాయకులు ఎర్రోళ్ల సురేష్ మాదిగ, సంగెం శ్రీనివాస్ మాదిగ, గుర్ల శేఖర్ మాదిగ, గోపిగడ్డ రాజు మాదిగ, కామెడీ నవీన్ మాదిగ, పామిడి రాకేష్, బాగాల సతీష్, పామిడి నాగేష్, సీతారాం, చరణ్, పాండు, హరికృష్ణ, మధు, నితిన్, సురేష్, ఉదయ్, పాల్గొన్నారు.

20న కొడంగల్ మున్సిపల్ తైబజార్ వేలం

కొడంగల్, మార్చి17 ప్రభాతవార్త:

కొడంగల్ మున్సిపల్ తైబజార్ వేలం పాట ఈనెల 20న నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమీషనర్ బలరాంనాయక్ తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 20న నిర్వహించే తైబజార్ వేలం పాటకు రూ.50వేలు చెల్లించి పాల్గొనాలని పుర ప్రజలకు సూచించారు. మున్సిపాలిటీకి వచ్చే ఆదాయ వనరులను పూర్తిస్థాయిలో రాబట్టేందుకు ప్రణాళికలు రూపొందించిట్లు చెప్పారు. తైబజార్ వేలం పాటలో పాల్గొనే వారు ధరఖాస్తు చేసుకునేందుకు మంగళవారం ఆఖరి రోజని గుర్తు చేశారు. అలాగే మున్సిపల్ పరిధిలో పన్ను బకాయిదారులకు రెడ్ నోటీసులు పంపిస్తున్నట్లు తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలలకు మహర్దశ

నిర్మాణ పనులను పరిశీలించిన ఎనుముల తిరుపతిరెడ్డి

కొడంగల్,మార్చి17 ప్రభాతవార్త: కాంగ్రేస్ ప్రభుత్వ హయంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రత్యేక చొరవతో ప్రభుత్వ పాఠశాలలకు మహర్దశ మొదలైందని కాంగ్రేస్ నియోజకవర్గ ఇంచార్జ్ ఎనుముల తిరుపతిరెడ్డి అన్నారు. కొడంగల్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో సుమారు రూ.5కోట్ల సీఎస్ఆర్ నిధులతో బాలికల ఉన్నత పాఠశాల, ఉర్దు మీడియం పాఠశాలలో 24 అదనపు గదుల నిర్మాణ పనులను సోమవారం పరిశీలించారు. అనంతరం పాఠశాలలో విద్యార్దినిలకు కంప్యూటర్ శిక్షణ కార్యక్రమాన్నిపరిశీలించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్దులకు మౌలిక వసతుల కల్పనలో రాజీ పడేదిలేదని స్పష్టం చేశారు. విద్యాపరంగా వెనుకబడిన కొడంగల్ నియోజకవర్గంపై సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించాడని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా కొడంగల్ నియోజకవర్గంలో విద్యారంగానికి నిధులు పుష్కలంగా మంజూరవు తున్నాయని చెప్పారు. అందులో భాగంగా కోస్గీలో ఇంజనీరింగ్, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, కొడంగల్‌లో మెడికల్, నర్సింగ్, వెటర్నరీ కళాశాల మంజూరీకావడం జరిగిందని గుర్తుచేశారు. మరోపక్క నియోజకవర్గంలోని అన్ని మండలాల్లోగల

బాలికల పాఠశాలలో నిర్మాణ పనులను పరిశీలిస్తున్న తిరుపతిరెడ్డి

ప్రభుత్వ పాఠశాలల అదనపు గదుల నిర్మాణాలకు నిధులు మంజూరీ కావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కడా ప్రత్యేక అధికారి వెంకట్‌రెడ్డి, కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షులు నందారం ప్రశాంత్, ఎంఈఓరాంరెడ్డి పాల్గొన్నారు.

సాంస్కృతికప్రదర్శనలతో ఆకట్టుకున్న

అక్షర స్కూల్ విద్యార్థులు

తలకొండపల్లి మార్చి17,ప్రభాత వార్త : విద్యార్థులు చెడు వ్యసనాలకు లోను కాకుండా చదువు పై దృష్టి సారించి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని ఉప్పల్ చారి ట్రబుల్ ట్రస్ట్ చైర్మన్, మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ అన్నారు. విద్యార్థులు ఒత్తిడిని వదిలేసి ప్రాథమిక ప్రకారంగా చదివితే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చునని కరస్పాండెంట్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కరస్పాండెంట్ శ్రీనివాస్ రెడ్డి, ఉప్పల్ చారి ట్రబుల్ ట్రస్ట్ చైర్మన్, మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్, టిపిసిసి రాష్ట్ర కిసాన్ కార్యదర్శి, లైన్స్ క్లబ్ సభ్యులు డి.మోహన్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అజీమ్, డిసిసి కార్యదర్శి రవీందర్ యాదవ్, ఆమనగల్ లైన్స్ క్లబ్ అధ్యక్షులు లక్ష్మారెడ్డి, లైన్స్ క్లబ్‌జిల్లాగవర్నర్ మహేందర్ కుమార్ రెడ్డి తో ఉపాధ్యాయులు హాజరైన విద్యార్థులు పూలమాలతో ఘనంగా స్వాగతం పలికి ముందు వారు చదువుల తల్లి సరస్వతిమాతచిత్రపటానికి పూలమాల వేసి జ్యోతిప్రజ్వలన చేసి ఘనంగా ప్రారంభించారు. ఈసందర్భంగా కరస్పాండెంట్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయులు నిర్దేశించినటువంటి మార్గ దర్శకాలను చక్కగా పాటించాలని, లక్ష్యాలు సాధించే విదంగా శ్రమించాలని వారు చెప్పారు. వారిఉపాధిఅవకాశాలను మెరుగుపరుస్తాయని చెప్పారు. అత్యుత్తమ మార్కులను సాధించి విద్యార్థి జీవితంలో పొందేటువంటి మొట్టమొదటి పట్టాను చాలా ప్రశంసనీయంగా చేసుకోవాలని సూచించారు. ఆదివారం మండల కేంద్రంలోని అక్షర ఉన్నత పాఠశాలలోని మాయాబజార్ సాంస్కృతిక కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమనగల్ లైన్స్ క్లబ్ అధ్యక్షులు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల తగ్గట్టుగా విద్యార్థులు స్కిల్స్ నేర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలోని ఉప్పల్ చారిట్రబుల్ ట్రస్ట్ చైర్మన్, మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్, టిపిసిసి రాష్ట్ర కిసాన్ కార్యదర్శి, లైన్స్‌క్లబ్ సభ్యులు డి. మోహన్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అజీమ్, డిసిసి కార్యదర్శి రవీందర్ యాదవ్, ఆమనగల్ లైన్స్ క్లబ్ అధ్యక్షులు లక్ష్మారెడ్డి, లైన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ మహేం దర్ కుమార్ రెడ్డి, కరస్పాండెంట్ శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీకాంత్ రెడ్డి, ఉపాధ్యాయులు సరిత, నసీం, దీప్తి, స్వాతి, ధరణి, రాధిక, భవానీ, విమల, దివ్య, సమ్రిన్, అశ్విని, సురేష్, సందీప్ ,మమత, సీనియర్‌పత్రిక మిత్రులు వార్త దినపత్రిక ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు దర్వులశంకర్, సూర్య దినపత్రిక తిరుపతయ్య, నవతెలంగాణ దినపత్రిక కాలేశ్వర్, దిశ చంద్ర కుమార్, విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

శ్రీకాంత్‌కాలనీని వేధిస్తున్న పందుల బెడద

జనసంచారంలో తిష్ట

అనారోగ్యంపాలవుతున్న ప్రజలు

ఇష్టారాజ్యంగా పెంపకందారుల తీరు

ఆమనగల్లు, మార్చ్17, ప్రభాతవార్త: ఆమనగల్లు పట్టణంలోని శ్రీకాంత్‌కాలనీ వాసులను పందుల సంచారం బాధ వేధిస్తుంది. గుంపులు గుంపులుగా సంచరించడమే కాకుండా అక్కడే పెంపకం కేంద్రాలను ఏర్పాటు చేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురౌతున్నారు. యధేచ్ఛగా అవి ప్రజల మధ్యనే జీవిస్తుండడంతో చాలామంది అనారోగ్యాలకు గురవుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పెంపకందారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తుండడంతో సమస్య రోజురోజుకు అధికమవుతుంది. సేకరించిన వ్యర్థ పదార్థాలను రహస్యంగా తీసుకువచ్చి పెంపకందారులు కాలనీ సమీపంలో నిర్మానుష్య ప్రాంతంలో వేస్తుండడంతోఅవి అక్కడే తిష్టవేసి నివాస ప్రాంతాలుగా మార్చు కుంటున్నాయంటున్నారు. దీంతో అక్కడే నివాసాలుగా మార్చుకుని వరాహాలు గుంపులు గుంపులుగా కాలనీలో సంచరిస్తున్నట్లు వారు వాపోతున్నారు. రాత్రి వేళల్లో వాటి అరుపులతో భయమేర్పడుతుందని సమీప ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పందుల నుండి ప్లేగు వ్యాధి ముప్పు ఉంటుందని వైద్యులు హెచ్చరిస్తుండడంతో భయపడుతున్నట్లు పలువురులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాగా శ్రీకాంత్‌కాలనీతోపాటు పట్టణంలో అన్ని ప్రాంతాల్లో పందుల బెడద అధికంగానే ఉందని, మున్సిపాలిటీ అధికారులు ప్రత్యేక చొరవ చూపి పందుల బెడదను అరికట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

దొంగరోడ్డును ప్రస్తావించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

తలకొండపల్లి మార్చి 17,ప్రభాతవార్త; తలకొండపల్లి మండలంలోని దొంగరోడు లో మిగిలిపోయిన బీటీ రోడ్డు గురించి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సోమవారం నాడు అసెంబ్లీలో ప్రస్తావించారు. కల్వకుర్తి నియోజకవర్గం లోని కర్తాల్ మ్న తలకొండపల్లి వెళ్లే దొంగ రోడ్డును గతంలో సింగల్ రోడ్డు గా ఉన్న రోడ్డును డబల్ రోడ్డు గా నిర్మాణం పూర్తి చేశారు. ఆ రోడ్డులో సుమారు 1.55 కిలోమీటర్ల దూరం (30 /650,32/200) దూరం ఫారెస్ట్ ఉండడంతో అనుమతులు లేక రోడ్డు వేయలేక పోయారు. దీంతో ఈ రోడ్డుపై ప్రతినిత్యం వందలాది వాహనాలు టు మరియు ఫోర్ వీలర్ వెహికల్స్ అధికంగా వస్తుండడంతో అనేక ఇబ్బందులకు గురవు తున్నారని ఆయన తెలిపారు. తరచూ ప్రమాదాలు జరుగుచున్నయని ప్రభుత్వంచర్యలు తీసుకొని మిగిలిపోయిన సింగల్ రోడ్డుకు ఫారెస్టు అనుమతులు తీసుకొని డబల్ రోడ్డు పూర్తిచేయాలని అసెంబ్లీ వేదికగా విన్నవించారు.

కురుమిద్దలో సమస్యలపై సిపిఎం సర్వే

యాచారం, మార్చ్, 17 ప్రభాతవార్త.... యాచారం మండల పరిధిలోని కురుమిద్ద గ్రామంలో సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సోమవారం సర్వే నిర్వహించారు. సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పెరుమాళ్ళ అంజయ్య, కురుమిద్ద గ్రామశాఖ కార్యదర్శి పీ పౌల్, ఎం సురేష్, గోవర్ధన్, సంజీవ, అంజయ్య, రమేష్, మల్లేష్, విజయ్ కుమార్, చెన్నయ్యలు సర్వేలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్వేను ఉద్దేశించి రాష్ట్ర కమిటీ సభ్యులు అంజయ్య మాట్లాడుతూ.. 2011 జనాభా లెక్కల ప్రకారం సరఫరా చేయబడే కృష్ణ నీటిని జనాభా పెరుగుదల దృష్టిలో ఉంచుకొని పెంచాలని కోరారు. ఎండాకాలం సమీపిస్తున్న సందర్భంగా గ్రామాలలో ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయాలని తెలిపారు. కుర్మిద్ద గ్రామంలో నేటికి ఎన్నో భూ సమస్యలు ఉన్నాయని వాటిని పరిష్కరి ంచేందుకు గ్రామంలో రెవెన్యూ అధికారులు ప్రత్యేక కార్యక్రమం చేపట్టి సమస్యలు పరిష్కారం కోసం కృషి చేయాలని అధికారులు కోరారు. ప్రభుత్వ సబ్సిడీలను సంక్షేమ పథకాలను తక్షణమే గ్రామాలలో నిరు ఎదలకు అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. జనాభాకు అనుగుణంగా ప్రజాసంక్షేమానికి నిధులు మంజూరు చేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కోరారు.

అందరూ పరీక్షలు బాగా రాసి ఉత్తీర్ణులు కావాలి

విద్యార్థుల వీడ్కోలు సమావేశంలో పాల్గొన్న టీచర్

ఘట్‌కేసర్, మార్చి 17, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ మున్సిపల్ అంకుశాపూర్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం పదవతరగతి విద్యార్థులకువీడ్కోలు పలికారు. పాఠశాల ప్రధానో పాధ్యాయులు వి.శ్రీధర్ మాట్లాడుతూ విద్యార్థులందరూ 10వ తరగతి ఉత్తీర్ణులై పాఠశాలకు 100 శాతంఫలితాలు తీసుకురావాలని కోరారు. సీనియర్ ఉపాధ్యాయులు కె. అనంతయ్య మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిపరీక్షకు యుద్ధ సన్నద్ధతతో సిద్ధమై ఏలాంటి ఒత్తిడి లేకుండా అన్ని పరీక్షలు ప్రశాంతంగా రాయాలని సూచించారు. పాఠశాల ఎపీపీసీ చైర్‌పర్సన్ కె.పద్మ మాట్లాడుతూ అందరు విద్యార్థులు ఉత్తర్ణులై పాఠశాలకుపన్నె తేవాలన్నారు. పాఠశాల శ్రేయోభిలాషి కె.అంజనేయులు విద్యార్థులు పాసై వంద శాతం ఉత్తీర్ణత తేవాలని సూచించారు. పాఠశాల ప్రత్యేక తరగతుల నిర్వహణ సందర్భంగా విద్యార్థులకుఉదయంఅల్పాహారం అందజేసిన జీవన్‌కుమార్ ను అభినందించారు. ఇలాంటి వ్యక్తుల సేవలు సమాజంకు చాలా అవసరమని పేర్కొన్నారు. పాఠశాల టీచర్స్ జి.వనజ, కె.కరుణ ,విసి.రాజశేఖర్, నవనీత, క్యాత్రిన్, లక్ష్మీ, సురేందర్ పాల్గొన్నారు.

గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు

డీఏఓ మోహన్‌రెడ్డి

వికారాబాద్,మార్చి 17, ప్రభాతవార్తః వ్యవసాయ శాఖకు సంబంధించిన రైయబీమా, రైతుబంధు, బుణమాఫీ, పీఎం కిసాన్, ప్రజావాణి మిగతా స్కీములకు సంబంధించిన వ్యవసాయ శాఖ నుండి అధికారుల ను నియమిస్తూ గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయడం జరిగిందనీ జిల్లా వ్యవసాయశాఖఅధికారి మోహన్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. రైతుబీమా ఎన్.అనిల్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ ఫోన్ నెం. 9989291049, రైతుబంధు- పీఎం కిసాన్‌జి.ప్రశాంత్, జూనియర్ అసిస్టెంట్ ఫోన్ నెం.9010339211, రుణమాఫీ, మిగతా స్కీములు తేజస్‌నాయక్ జూనియర్ అసిస్టెంట్‌ఫోన్ నెం. 8247373976 లను నియమించినట్లు ఆయన తెలిపారు. జిల్లాలోని రైతులు స్కీములకు సంబంధించిన సమాచారం కోసం సంబంధిత అధికారుల ఫోన్ నెంబరు లకు ఫోన్ చేసి. సందేహాల ం నివృత్తి చేసుకోవాలని సూచించారు.

యాదవులు రాజకీయంగా ఎదగాలి

దుద్యాల యాదవసంఘం నూతనంగా ఎ న్నుకోబడిన గ్రామ కమిటీ

దుద్యాల్, మార్చి 17, ప్రభాతవార్త: దుద్యాల అఖిలభారత యాదవ మహాసభసంఘంగ్రామకమిటీని ఏకగ్రీవంగా ఎ న్నుకున్నారు. అధ్యక్షుడు గాబి.బాల్ రాజ్‌యాదవ్, ప్రధాన కార్యదర్శిగా పి. మొగులయ్యయాదవ్, ఉపాధ్యక్షులుగా బుగ్గప్ప యాదవ్, మల్లయ్య యాదవ్, కోశాధికారిగా వెంకటయ్య యాదవ్, కార్యదర్శులుగా తిరుమలయ్యయాదవ్, అంజమ్మ, బాలమణి, గౌరవ అధ్యక్షుడుగా మల్లయ్య యాదవ్, సలహాదారుడుగా కాశప్ప యాదవ్, ఇతర కమిటీ సభ్యుల ం ఎ న్నుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, యాదవులు రాజకీయంగా రాణించాలని, రా నున్న స్థానిక ఎన్నికల్లో పోటీ చేసి, గెలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పి.రాఘవేందర్ యాదవ్, నియోజకవర్గ అధ్యక్షుడు మన్నే బస్వరాజ్ యాదవ్, మండలాల అధ్యక్షులు కే.నర్సిములు యాదవ్, బి.నర్సింహ యాదవ్, ప్రధాన కార్యదర్శి వెంకటేష్ యాదవ్, ఉపాధ్యక్షులు నర్సిములు యాదవ్, ప్రభాకర్‌యాదవ్, శ్రీనివాస్ యాదవ్, హన్మంతుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

స్వయం సహాయక సంఘం నూతన గ్రామ కమిటీ ఎన్నిక

నూతనంగా ఎన్నుకోబడిన దుద్యాల్ మొదటి గ్రామ సంఘం కమిటీ

దుద్యాల్, మార్చి 17, ప్రభాతవార్త: మండల కేంద్రంలో స్వయం సహాయక సంఘం నూతన గ్రామ సంఘం కమిటీని ఏకగ్రీవంగా ఎ న్నుకున్నారు. స్థానిక హ నుమాన్ దేవాలయం ఆవరణలో సోమవారం ఈ గ్రామ కమిటీని ఎ న్నుకున్నట్లు ఐకెపి సీసీ సంజీవ్ కుమార్ తెలిపారు. గ్రామంలోని స్వయం సహాయక సంఘాల ం రెండు గ్రామ సంఘాలుగా విభజించగా మొదటి గ్రామ సంఘం అధ్యక్షురాలిగా గోవిందమ్మ, కార్యదర్శిగా చిల్ముల అనిత, కోశాధికారిగా ఫౌజియా, ఉపాధ్యక్షురాలుగా నక్క అంజమ్మ, సహాయ కార్యదర్శి జగ్గమ్మ తదితరుల ం ఎ న్నుకున్నారు. ఇందులో వివోఏ కొండెవొని కృష్ణ ఇతర స్వయం సహాయక సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉపకరణాలు పంపిణీ

నందిగామ మార్చి 17 ప్రభాతవార్త : నందిగామ మండలం చేగూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం సింబాసిస్ లా కళాశాల సౌజన్యంతో విద్యార్థులకు విద్యపై అవగాహన సదస్సు కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు క్రమశిక్షణ, సామాజిక బాధ్యత, యోగ దానివల్ల కలిగే ప్రయోజనాలు, అనే అంశంపై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులకు నోట్‌బుక్స్ పెన్నులు ఎన్సిల్లుపంపిణీచేశారు. సింబాసిస్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ సునీల్ జార్జ్, పాఠశాల స్కూల్ ప్రిన్సిపల్ రాజిరెడ్డి, చీఫ్ గెస్ట్ సంతోష్ పులారి, ముఖేష్ జైన్ బర్లోట, ధ్రువ అగర్వాల్ ఆమన్ సింగాల, గ్రామస్తులు మంకాల శ్రీశైలం ఆవుల శివ కావలి భీమయ్య సురేష్ మహేష్ శ్రీను తదితరులున్నారు. ఫోటో రైట్ అప్: చేగూరులో విద్య అవగాహన సదస్సు కల్పించిన సింబాసిస్ లా కలాశాల.

సమాజ సేవలతో పేదలకు మేలు

ఆమనగల్లు, మార్చి17, ప్రభాతవార్త: సమాజశ్రేయస్సు కోసం చేపట్టే ఉచిత సేవలు నిరుపేదలకు ఎంతో మేలు చేకూరుస్తాయని ఆమనగల్లు ప్రభుత్వ ఆసుపత్రి వైద్యురాలు డాక్టర్ కే మంజులాదేవి అన్నారు. ప్రతిఒక్కరూ సేవా దృక్పథాన్ని అలవర్చుకుని సమాజాభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలని ఆమె పిలుపునిచ్చారు. జిల్లా అంధత్వ నివారణ సంస్థ, లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు రాంరెడ్డి లయన్స్ ఐ ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం ఆమనగల్లు ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో ఉచిత కంటి పరీక్ష వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఆమనగల్లు ప్రభుత్వ ఆసుపత్రి వైద్యురాలు డాక్టర్ కే మంజుల దేవి ముఖ్య అతిథిగా హాజరై లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్ బి యాదయ్యతో కలిసి శిబిరాన్ని ప్రారంభించారు. దాదాపు 72 మంది శిబిరానికి విచ్చేయగా కంటి వైద్యులు మెండేటి చంద్రశేఖర్ కంటి పరీక్షలు చేశారు. వీరిలో 36మందికి దృష్టిలోపం ఉండడంతోవ వారికి ఐఓఎల్ కంటి ఆపరేషన్లకు సిఫారసు చేశారు. వీరికి రాంరెడ్డి లయన్ ఐ ఆసుపత్రిలో ఉచితఆపరేషన్లు చేయనున్నారు. ఈమేరకు జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథి మంజులదేవి మాట్లాడుతూ గ్లాకోమా వ్యాధి బారిన పడకుండా ప్రతి ఒక్కరు 40 సంవత్సరాలు పైబడిన వారు కచ్చితంగా కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఉచిత కంటి పరీక్ష శిబిరానికి మంచి స్పందన వచ్చిందని పిఆర్ఓ పాషా తెలిపారు. నెలలో రెండు పర్యాయాలు కంటి పరీక్ష శిబిరాలను నిర్వహిస్తామని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పాష కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఈ ఓ తిరుపతిరెడ్డి, గోపాల్ రెడ్డి, నాగేశ్వరి, పిఆర్ఓ పాషా ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బిజెపినాయకులపై ఆగ్రహం వ్యక్తం చేసిన కాంగ్రెస్ నాయకులు

షాద్‌నగర్, ప్రభాతవార్త, మార్చి 17 : కొందరు బీజేపీ నాయకులు ఏమీ తెలియని అజ్ఞానంతో వ్యవహరిస్తున్నారని, అసలు ఏ మంజూరీలు, ఏ నిధులు తెలుసుకోకుండా సొంత రాజకీయ ప్రయోజనాల కోసం ప్రభుత్వ పనులకు శంకుస్థాపనలు చేయడం, ఏ హోదాలో శంకుస్థాపనలు చేస్తున్నారని షాద్‌నగర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఘాటుగా విమర్శిస్తున్నారు. గతంలో విఠ్యాల గ్రామంలో బీజేపీ నేత పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి ఇదే విధంగా రోడ్డును ప్రారంభించారని, ఇప్పుడు కిషన్‌నగర్ గ్రామంలో అందె బాబయ్య, నెల్లి శ్రీవర్ధన్ రెడ్డిలు ప్రభుత్వ పనులకు శంకుస్థాపనలు చేయడం సిగ్గుచేటన్నారు. ఎమ్మెల్యే శంకర్ గతంలో అనేక ప్రతిపాదనలు పంపారని, ఇందులో భాగంగా 2024 సెప్టెంబర్ 2న పంచాయతీరాజ్ శాఖకు 256 పనుల కోసం రూ.12 కోట్ల 68 లక్షల 50వేల నిధుల ప్రతిపాదనలు పంపారని, ప్రభుత్వం అంగీకరించి 211 పనులకు మంజూరీ లభించిందని, దీని కోసం రూ.9కోట్ల 92 లక్షల 68 వేలు మంజూరయ్యాయని తెలిపారు. బీజేపీ నాయకులు చేసే పనుల వల్ల ఎంపీ డీకే అరుణకు చెడ్డపేరు ఆపాదిస్తున్నారని, ప్రజాస్వామ్యాన్ని ఇలాగే అపహాస్యం చేస్తుంటే ప్రజల్లో బీజేపీపై వ్యతిరేఖత మూటకట్టుకోవడం ఖాయమని అన్నారు. ఈ సమావేశంలో గణేష్, జంగయ్య, కుమార్ నాయక్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

సహకారంపై క్షేత్ర స్థాయి నుంచి అవగాహన అవసరం

ఇన్స్టిట్యూట్ ఆఫ్ కోఆపరేటీవ్ మేనేజ్‌మెంట్ రాజేంద్రనగర్ డిప్యూటీ డైరక్టర్ శ్యామ్‌కుమార్

శామీర్‌పేట సొసైటీ పనితీరు సేవలు..భేష్

శామీర్‌పేట, మార్చి 17, ప్రభాతవార్త: సహకార సంఘాల పట్ల సభ్యులతో పాటు అందరు పూర్తి అవగాహన పొందాల్సిన అవసరం ఉందని, కేంద్ర ప్రభుత్వం సహకార శాఖకు ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేసినట్లు, సహకార సంఘాల బలోపేతంకు ప్రజల్లో కింది స్థాయిలో సహకారంపై చర్చలు జరగాలని, సంఘం నుంచి సేవలు పొందాలని, కామన్ సర్వీస్ సెంటర్ ఏర్పాటు చేసి అన్ని రకాల సేవలు సభ్యులకు, రైతులకు అందించాలని

తాగునీటి బోర్లు పాడు చేస్తున్నారు..

-ఎంపిఓ సత్యనారాయణ



ఫ్యూజులకు లావు వైర్‌ను చుట్టిన దృశ్యం

దుద్యాల్, మార్చి 17, ప్రభాతవార్త:

దుద్యాల్ గ్రామానికి తాగునీటికి ఇబ్బంది కలగకుండా గ్రామానికి నీరు అందించే బోరు మోటర్ల ఁ గుర్తుతెలియని వ్యక్తులు పాడుచేస్తున్నారని పంచాయతీ కార్యదర్శి ఎంపిఓ సత్యనారాయణ ఆవేదన వ్యక్తంచేశారు. సోమవారం స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ, గ్రామానికి మిషన్‌భగీరథ నీటిసరఫరాలో అంతరాయం ఏర్పడినప్పుడు గ్రామంలో తాగునీటిసమస్య తలెత్తకుండా, గ్రామ ఇతర అవసరాలకు అ నుగుణంగా ఉంటుందని గ్రామశివారులోని గ్రామపంచాయతీకి చెందిన బోరు వినియోగిస్తున్నాం. కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు స్టార్టర్ డబ్బా పగలగొట్టి ఫ్యూజులకు ఇబ్బందిగా ఉండే లావు వైరు పెట్టి స్టార్టర్‌ను, బోరు ను కాల్చే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. నెలరోజుల్లో దాదాపుగా స్టార్టర్‌ను నాలుగుసార్లు కాలిపోయేలా చేశారని అన్నారు. కొంత మంది గ్రామస్థులే ఇదంతాచేస్తున్నారని అ నుమానంగా ఉందని అన్నారు. మరొకమారు ఇలాగే జరిగితే పోలీసులకు ఫిర్యాదుచేస్తానని హెచ్చరించారు.

కళ్యాణమండపం నిర్మాణానికి భూమిపూజ

కళ్యాణమండప నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న బుయ్యని శ్రీనివాస్‌రెడ్డి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మార్చి 17, ప్రభాతవార్త:

సరస్వతి పర్తానీ జ్ఞాపకార్థం రామస్వామి ఆలయంవద్ద ప్రముఖ వ్యాపారి శ్రీనివాస్ పర్తానీ సతీమణి సరస్వతిదేవి జ్ఞాపకార్థం యాలాలమండలం జుంటుపల్లి రామస్వామి ఆలయప్రాంగణంలో కళ్యాణమండపం నిర్మాణానికి సోమవారం భూమిపూజ నిర్వహించారు. పర్తనీ కుటుంబసభ్యులతో కలిసి ఆర్‌బిఓఎల్ సిఈఓ బుయ్యని శ్రీనివాస్‌రెడ్డి చేతులమీదుగా భూమిపూజ చేసారు. పర్తానీ కుటుంబం రూ.25లక్షలు విరాళం ఇవ్వడం అభినందనీయమని శ్రీనివాస్‌రెడ్డి కొనియాడారు. కల్యాణమండపనిర్మాణం శ్రీరామనవమినాటికి పూర్తిచేయాలని బుయ్యని శ్రీనివాస్‌రెడ్డి సదరు కాంట్రాక్టర్ మల్లేష్‌కు సూచించారు. ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ శ్యామ్‌సుందర్‌రావు, పర్తానీ కుటుంబసభ్యులు ఓంప్రకాష్ పర్తనీ, కృష్ణకుమార్, జయ్‌ప్రకాష్ పర్తనీ,శ్రీకుమార్,వెంకట్‌రెడ్డి, విజయ్, మురళీ, ఉప్పరి మల్లేష్, ప్రకాష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మాల్లారెడ్డిగూడలో సిసి రోడ్డు నిర్మాణం

షాబాద్, మార్చి 16, ప్రభాతవార్త:

మండలపరిధిలోని మల్లారెడ్డిగూడ గ్రామంలో సిసిరోడ్డు పనులను ఆదివారం గ్రామ మాజీసర్పంచ్ జంగయ్య ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలోని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రత్యేకదృష్టి పెట్టిందని, ఇందులోభాగంగానే మల్లారెడ్డిగూడలో సిసిరోడ్డు నిర్మాణపనులు చేపడుతున్నామన్నారు. రూ.5లక్షల ఎస్డీఎఫ్ నిధులతో సిసి రహదారి నిర్మించడం జరుగుతుందని పనులను నాణ్యతతోచేసి ప్రజలకు అందుబాటులో తీసుకురావాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. కార్యక్రమంలో నేతలు గోవర్ధన్‌రెడ్డి, సత్యనారాయణ, రంగం శ్రీనివాస్,మల్లారెడ్డి,మాధవరెడ్డి,మాణిక్యం, లింగం, వెంకటయ్య, గోపాల్, రాజు, అంజయ్య, మల్లేష్, శ్రీనివాస్, మహేష్, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

కురుమిద్దలో సమస్యలపై సిపిఎం సర్వే



కురిమిద్ద ఇంటింటిసర్వే కార్యక్రమంలో సిపిఎం నాయకులు

యాచారం, మార్చి 17, ప్రభాతవార్త:

యాచారం మండలపరిధిలోని కురుమిద్దగ్రామంలో సిపిఎంపార్టీ రాష్ట్రకమిటీ పిలుపుమేరకు ప్రజలు ఎదుర్కొంటున్నసమస్యలపై సిపిఎంపార్టీ ఆధ్వర్యంలో సర్వే సోమవారం నిర్వహించారు. ఈకార్యక్రమంలో సిపిఎంపార్టీ జిల్లాకమిటీ సభ్యులు పెరుమాళ్ళ అంజయ్య, కురుమిద్ద గ్రామశాఖ కార్యదర్శి పి.పాల్, ఎం.సురేష్,గోవర్ధన్,సంజీవ,అంజయ్య,రమేష్,మల్లేష్,విజయ్‌కుమార్,చెన్నయ్యలు సర్వేలోపాల్గొన్నారు. సర్వేనుద్దేశించి రాష్ట్రకమిటీసభ్యులు అంజయ్య మాట్లాడుతూ, 2011 జనాభాలెక్కల ప్రకారం సరఫరాచేయబడే కృష్ణ నీటిని జనాభాపెరుగుదల దృష్టిలో ఉంచుకొని పెంచాలనికోరారు. ఎండాకాలం సమీపిస్తున్న సందర్భంగా గ్రామాలలో ప్రత్యామ్నాయ ఏర్పాటుచేయాలని తెలిపారు. 2011 తర్వాత జనాభాలెక్కలు జరగలేదని వాటిని తక్షణమే జరిపించి జనాభాకు అనుగుణంగా ప్రజాసంక్షేమానికి నిధులు మంజూరుచేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కోరారు.

సహకారసంఘాల పట్ల అవగాహన అవసరం

-రాజేంద్రనగర్ డిప్యూటీ డైరక్టర్ శ్యామ్‌కుమార్

కార్యక్రమంలో ఇన్స్టిట్యూట్ ఆఫ్ కోఆపరేటీవ్ మేనేజ్‌మెంట్ రాజేంద్రనగర్ డిప్యూటీ డైరక్టర్ శ్యామ్‌కుమార్, తదితరులు

శామీర్‌పేట, మార్చి 17, ప్రభాతవార్త:

సహకారసంఘాలపట్ల సభ్యులతోపాటు అందరు అవగాహన పొందాల్సిన అవసరం ఉందని, కేంద్రప్రభుత్వం సహకారశాఖకు ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటుచేసినట్లు, సహకారసంఘాల బలోపేతంకు ప్రజల్లో కిందిస్థాయిలో సహకారంపై చర్చలుజరగాలని, సంఘంనుంచి సేవలుపొందాలని, కామన్ సర్వీస్ సెంటర్ ఏర్పాటుచేసి అన్నిరకాల సేవలు సభ్యులకు, రైతులకు అందించాలని ఇన్స్టిట్యూట్ ఆఫ్ కోఆపరేటీవ్ మేనేజ్‌మెంట్ రాజేంద్రనగర్ డిప్యూటీ డైరక్టర్ శ్యామ్‌కుమార్ సూచించారు.సోమవారం శామీర్‌పేట వ్యవసాయదారుల సేవాసహకార సంఘంలో సహకారంపై అవగాహనశిబిరం సంఘంచైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. కార్యక్రమంలో వారితో పాటు సొసైటీవైస్‌చైర్మన్ ఎం.ఐలయ్యయాదవ్, డైరక్టర్ వి.భూమిరెడ్డి,మరి కొందరు, సిఇఓ వి.నర్సింలు, సిబ్బంది, పలువురు రైతులు,సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కొత్తగా 22 వేల రేషన్‌కార్డులు

అదనంగా 266 మెట్రిక్ టన్నుల బియ్యం

రేషన్ షాపులో బియ్యం పంపిణీ

ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి:

సుదీర్ఘనిరీక్షణ తర్వాత కొత్త రేషన్‌కార్డులు వచ్చాయి. ప్రభుత్వ సంక్షేమపథకాలకు రేషన్ కార్డులు ప్రామాణికంకావడంవల్ల ప్రాధాన్యత సంతరించుకుంది. సిఎం రేవంత్‌రెడ్డి కొత్త రేషన్‌కార్డుల పంపిణీకి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిన విషయం తెలిసిందే. అధికారులు యుద్ధప్రాతిపదికన దరఖాస్తుల స్వీకరణ, పాతదరఖాస్తుల పరిశీలనచేపట్టి లబ్దిదారులను ఎంపికచేశారు. జిల్లాలో 22,388 కొత్త రేషన్‌కార్డులు మంజూరుచేశారు. మరిన్ని కొత్తకార్డులు కూడా ఇచ్చేందుకు ప్రభుత్వం సుముఖత వ్యక్తంచేసింది. లబ్దిదారులు మీసేవాకేంద్రాలలో దరఖాస్తులు పెట్టుకుంటున్నారు. ఈనెల నుంచి ఉచితబియ్యం కోటాపెంచారు. లోగడ 2,41,185 మంది లబ్దిదారులుండగా ప్రస్తుతం 2,63,573 మందికి పెరిగింది. కొత్త రేషన్‌కార్డుల జాబితా ఇప్పటికే డీలర్లకుచేరింది. ఎంపికైన లబ్దిదారులు మీసేవాకేంద్రాలలో డౌన్లోడ్ చేసుకోవచ్చని అధికారులు సూచించారు. మార్చినెల కోటాబియ్యం అదనంగా 266.098 మెట్రిక్ టన్నులను విడుదల చేశారు. ఇప్పటివరకు 5,337.31 మెట్రిక్‌టన్నులు సరఫరాచేయగా అదనంగా విడుదలచేసిన సరకును కొత్తగా లబ్దిదారులు సద్వినియోగం చేసుకుంటున్నారు. జిల్లాలో 26,730అంత్యోదయ, 39అన్నపూర్ణ యోజన కార్డులున్నాయి. ఒక్కో లబ్దిదారునికి ఆరుకేజీల ఉచితబియ్యం సరఫరా చేస్తున్నారు. జూన్‌కల్లా డిజిటల్ రేషన్‌కార్డులు ఇవ్వాలని యోచిస్తున్నారు. అక్రమాలను అరికట్టేందుకు చర్యలు చేపడుతున్నారు. గతంలో నాసిరకంబియ్యం సరఫరా జరిగేది.గత ఐదారేండ్లుగా నాణ్యమైనబియ్యం సరఫరా జరుగుతోంది. అయితే, చాలామంది లబ్దిదారులు బియ్యం పొందకుండా డీలర్లవద్ద కేజీకి రూ.10 చొప్పున తీసుకుంటున్నారు. కుటుంబంలో ఇద్దరుకు మించి లబ్దిదారులు ఉన్నారు. 12 నుంచి 42 కేజీలు పొందుతున్న కుటుంబాలు ఉన్నాయి. చాలాచోట్ల డీలర్ల ఈబియ్యాన్ని మిల్లర్లకు అమ్ముకుంటున్నారని సమాచారం. కొంతమంది బ్రోకర్లు ఇతర రాష్ట్రాలకు విక్రయిస్తున్న సంఘటనలు ఉన్నాయి. దీనిని ప్రభుత్వం సీరియస్‌గా తీసుకొని అక్రమాలకు పూర్తిగా చెక్‌పెట్టాలని పలువురు సూచిస్తున్నారు.

రోజుకూలీ 700 ఇవ్వాలి

-బికెఎంయూ జిల్లా ప్రధానకార్యదర్శి బుద్దుల జంగయ్య

ఉపాధి పనులను పరిశీలిస్తున్న బికెఎంయూ నాయకులు

షాద్‌నగర్, మార్చి 17, ప్రభాతవార్త:

వేసవికాలంలో కనీససౌకర్యాలు లేకుండా ఉపాధికూలీలతో పనులు చేయిస్తున్నారని,వెంటనే వారికినీడకోసం టెంట్లు, మంచినీళ్లు, వైద్యకిట్లు, రవాణా సౌకర్యం, పార, గడ్డపార తదితరసౌకర్యాలను ప్రభుత్వమే ఏర్పాటుచేయాలని బికెఎంయూ జిల్లా ప్రధానకార్యదర్శి బుద్దుల జంగయ్య డిమాండ్‌చేశారు. ఫరూఖ్‌నగర్‌మండలం మొగిలిగిద్దగ్రామంలో ఉపాధికూలీలు పనులుచేస్తున్న ప్రదేశానికివెళ్లి ఉపాధిపనులను పరిశీలించినట్టు పేర్కొన్నారు. ఈసందర్భంగా బుద్దుల జంగయ్య మాట్లాడుతూ ఎండలో పనిచేయిస్తూ చాలీచాలని కూలీ ఇస్తున్నారని, ఉపాధికూలీలు మట్టిపనులు చేస్తున్నారు కాబట్టి వారిని నిర్మాణ కూలీలుగా పరిగణించి ఎల్‌ఆర్‌ఈజీఎస్ కూలీలందరికీ ఇన్సూరెన్సు కార్డులు ఇవ్వాలని కోరారు. వేసవికాలంలో భూమిని తవ్వడం కష్టంగా ఉంటుందని, కూలీలు తమ అరచేతులకుగాయాలైనా పనులుచేస్తున్నారని, వారికి ప్రతివారం వారి అకౌంట్‌లో డబ్బులువేయాలని కోరారు. ఉపాధికూలీలకు రోజుకు రూ. 700 చెల్లించాలని డిమాండ్‌చేశారు. ఈకార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ సత్తయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీను, నాయకులు జి.వెంకటేష్, బికెఎంయూ జిల్లా కోశాధికారి ఎం.కృష్ణ, బికెఎంయూ గ్రామకార్యదర్శి జంగయ్య పాల్గొన్నారు.

ప్రభుత్వ అక్రిడిటేషన్ ఉన్న జర్నలిస్టులకే ప్రాధాన్యత

షాద్‌నగర్, మార్చి 17, ప్రభాతవార్త:

ప్రభుత్వం ద్వారా గుర్తింపు పొందిన అక్రిడిటేషన్ జర్నలిస్టులకు ప్రాధాన్యత కల్పించాలని, మీడియా ముసుగులో కొనసాగుతున్న నకిలీ జర్నలిస్టులపై చట్టపరమైన చర్యలుతీసుకోవాలని షాద్‌నగర్ మెయిన్‌స్ట్రీమ్ మీడియా గౌరవ అధ్యక్షుడు కెపి, అధ్యక్షుడు మిద్దెల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి సున్నాల శ్రీశైలంలు అధికారులను కోరారు. సోమవారం స్థానిక అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ సిహెచ్ రంగస్వామిని కలుసుకొని ప్రింట్ మీడియా జాబితాను అందజేశారు. అదేవిధంగా తహసీల్దార్ పార్థసారధిని కలుసుకొని జాబితాను అందజేశారు. ఈసందర్భంగా ఏసీపీ రంగస్వామి మీడియా జాబితాను పరిశీలించి నకిలీ జర్నలిస్టులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు రంగనాథ్, రాఘవేందర్ గౌడ్, జర్నలిస్టులు సురేష్, నర్సింహ్మా రెడ్డి, ఫణీంద్ర, మల్లేష్, దిశ రమేష్, అలుగొండ శ్రీను, మల్లికార్జున్, డి.శంకర్, సురేందర్ పాల్గొన్నారు.

అంగన్‌వాడి టీచర్స్‌కు,హెల్పర్స్‌కు ప్రభుత్వం ఇచ్చినహామీలను అమలుచేయాలి

-సిఐటియు మేడ్చల్ జిల్లా అధ్యక్షులు ఏ.అశోక్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మార్చి 17, ప్రభాతవార్త:

అంగన్‌వాడి టీచర్స్, హెల్పర్స్‌కు ఎన్నికలముందు రాష్ట్రప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలుచేయాలని, 18వేల రూపాయలు అంగన్‌వాడి టీచర్లకు కనీసవేతనం అమలుచేయాలని మేడ్చల్‌జిల్లా సిఐటియు అధ్యక్షులు ఏ.అశోక్ ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వద్ద అంగన్‌వాడి టీచర్ల, హెల్పర్స్ మహాధర్నా అంగన్‌వాడి టీచర్స్,హెల్పర్స్ యూనియన్ పిలుపు మేరకు మహాధర్నా జరిగింది. జిల్లా యూనియన్ అధ్యక్ష,కార్యదర్శులు జి.సునీత, బి.శోభారాణిల ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగ పాల్గొన్న జిల్లా సిఐటియు అధ్యక్షులు ఏ.అశోక్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్‌ప్రభుత్వం ఎన్నికలముందు అధికారంలోకిరాగానే అంగన్‌వాడిటీచర్లకు నెలకు 18వేలరూపాయల వేతనం ఇస్తామని వాగ్దానంచేసిందని, ఈఅసెంబ్లీ సమావేశాల్లోనే జిఒను తీసుకరావాలని, హెల్పర్ల సమస్యలను పరిష్కరించాలని రాష్ట్రప్రభుత్వాన్ని అశోక్ డిమాండ్‌చేశారు.

డిగ్రీ కళాశాల అదనపు గదుల నిర్మాణం

-కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి

కరపత్రాన్ని అవిష్కరిస్తున్న తిరుపతిరెడ్డి

కొడంగల్,మార్చి17 ప్రభాతవార్త:

కొడంగల్‌పట్టణ శివారులోని ప్రభుత్వ డిగ్రీకళాశాలలో అదనపుగదుల నిర్మాణాలకు రూ.8.7కోట్లు కేటాయించడం జరిగిందని కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ ఎనుమల తిరుపతిరెడ్డి అన్నారు. సోమవారం కొడంగల్‌లోని సిఎం నివాసంలో 2025-26విద్యాసంవత్సరానికి ప్రవేశాలకుగాను కరపత్రాన్ని కడా ప్రత్యేక అధికారి వెంకట్‌రెడ్డి, ప్రభుత్వ డిగ్రీకళాశాల ప్రిన్సిపల్ బి. శ్రీనివాస్‌రెడ్డిలతోకలసి కరపత్రాన్ని అవిష్కరించారు. ఈసందర్భంగా తిరుపతిరెడ్డి మాట్లాడుతూ కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బంది పనితీరు, విద్యార్థుల ప్రగతి పట్ల సంతృప్తిని వ్యక్తంచేశారు. కళాశాలలో అదనపుగదుల నిర్మాణానికి ఇప్పటికే రూ.8.7కోట్లు కేటాయించామని, కళాశాల అభివృద్ధికి తాము సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ తమకళాశాల అభివృద్ధికి నిధులు కేటాయించినందుకు ప్రభుత్వానికి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డికి, కడా ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల కొడంగల్‌లో 2008లో ప్రారంభమై అంచెలంచెలుగా ఎదుగుతూ న్యాక్ బిగ్రేడ్‌తో, ఐఎస్ఓ గుర్తింపుతో అత్యున్నత విద్యాప్రమాణాలకు నెలవుగా మారిందని, తమకళాశాలలో విశాలమైన తరగతిగదులు, ఆటస్థలం, ప్రయోగశాలలు, డిజిటల్ తరగతిగదులు, అనుభవజ్ఞులైన అధ్యాపక సిబ్బంది ఉన్నారని, అందరికీ స్కాలర్‌షిప్, బస్‌పాస్ సౌకర్యం, ఉచిత పిజి, బిఎడ్ ఎంట్రన్స్ కోచింగ్, ఎన్ఎస్ఎస్ వంటి సదుపాయాలు కలవని విద్యార్థి సమగ్ర అభివృద్ధి తమలక్ష్యమని అన్నారు.తమ కళాశాల కోడ్ 3015 అని దోస్త్‌ద్వారా దరఖాస్తు చేసినవారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఈకార్యక్రమంలో వైస్‌ప్రిన్సిపాల్ రఫియాఖానం, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది

కొత్తూర్, మార్చి 17, ప్రభాతవార్త:

పెంజర్లలో మౌలిక సదుపాయాల అభివృద్ధి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కృషి అని స్థానిక కాంగ్రెస్‌పార్టీ నేతలు అన్నారు. కొత్తూర్ మండలం పెంజర్ల గ్రామంలో ఎమ్మెల్యే నిధులనుండి మంజూరైన రూ.10లక్షలతో నిర్మించనున్న 300మీటర్ల సిసిరోడ్డు పనులను సోమవారం మాజీ జడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి, కొత్తూర్‌మండల కాంగ్రెస్‌అధ్యక్షుడు హరినాథ్‌రెడ్డి, షాద్‌నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ యూత్ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్‌రెడ్డితోకలిసి సిసిరోడ్డు పనులను ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామాల అభివృద్ధి కోసం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. గ్రామ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని, సౌకర్యవంతమైన రవాణా కోసం ఈ సిసిరోడ్డు నిర్మాణానికి నిధులు కేటాయించారన్నారు. రాబోయేరోజుల్లో మరిన్ని అభివృద్ధిపనులు చేపట్టేందుకు ఎమ్మెల్యే శంకర్ సిద్ధంగా ఉన్నారన్నారు. గ్రామ అభివృద్ధిలో కాంగ్రెస్ ప్రభుత్వపాలన కీలకపాత్ర పోషిస్తుందన్నారు. ప్రజలకు మౌలికసదుపాయాలు అందించేందుకు కృషిచేస్తుందన్నారు. గ్రామాన్ని మరింత సస్యశ్యామలంగా తీర్చిదిద్దేందుకు తమపూర్తి సహాయసహకారాన్ని అందిస్తామన్నారు. ఈకార్యక్రమంలో షాద్‌నగర్ నియోజకవర్గం కాంగ్రెస్‌పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ శ్రీకాంత్‌రెడ్డి, పెంజర్ల మాజీ ఎంపిటిసి అంజమ్మ, మాజీ ఉపసర్పంచ్ కె.రమేష్, ఎర్రోళ్ల జగన్, కె.రవి, పి.యాదయ్య, ఎం.శివ, ప్రేమ్‌కుమార్, ఉస్మాన్, ప్రజలు తదితరులు ఉన్నారు.

సిసి రోడ్డు పనులు ప్రారంభిస్తున్న మాజీ జడ్పిటిసి

సిఐ పరుశరాంకు ఫిర్యాదు అందజేస్తున్న ముత్యాల్‌యాదవ్, రాధాకృష్ణ

సిఎంపై అసభ్యకరమైన పోస్టుతో ఫిర్యాదు

ఘట్‌కేసర్, మార్చి 17, ప్రభాతవార్త:

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై సోషల్‌మీడియాలో అసభ్యకరమైన పోస్ట్‌చేసిన ఎన్ఆర్ఐ రవి పులుసుపై ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్‌లో కాంగ్రెస్‌పార్టీ ఫిర్యాదు చేసింది. ఎన్ఆర్ఐ బిఆర్ఎస్ యుకె పేరుతో ఉన్న ఖాతాద్వారా అధికార ప్రతినిధి రవి పులుసు అనేవ్యక్తి సిఎంపై అసభ్యకరమైన పోస్టునుపెట్టి సోషల్ మీడియాలో అవమానించారన్నారు. రవిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఘట్‌కేసర్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు మామిండ్ల ముత్యాలుయాదవ్, ప్రధానకార్యదర్శి బర్ల రాధాకృష్ణలు పోలీస్‌స్టేషన్‌లో ఇన్‌స్పెక్టర్ పందిరి పరుశురాంను కలిసి ఫిర్యాదుచేశారు.

మేకల మందపై కుక్కల దాడి 11మేకల మృతి

కుక్కల దాడిలో మృతిచెందిన మేకలు

షాద్‌నగర్, మార్చి 17, ప్రభాతవార్త:

ఫరూఖ్‌నగర్ మండలం బూర్గుల గ్రామంలో గొర్రెల, మేకల మందపై కుక్కలు దాడిచేయడంతో 11మేకలు మృతువాతపడ్డాయి. గ్రామానికి చెందిన కొమ్మగారి రామకృష్ణకు సంబంధించిన మేకలను కుక్కలు దాడిచేసి చంపాయని బాధితులు ఆవేదన వ్యక్తంచేశారు. తమను ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు ఆదుకోవాలని కోరుతున్నాడు.

రోడ్డు ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి

-తెలంగాణ ప్రభుత్వం చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్‌రెడ్డి

రోడ్డు ప్రమాదంలో గాయాలపాలైన రఘువీర్‌రెడ్డిని పరామర్శించిన తెలంగాణ ప్రభుత్వం చీఫ్‌విప్ డాక్టర్ పట్నం మహేందర్‌రెడ్డి

చేవెళ్ల, మార్చి 16, ప్రభాతవార్త:

రోడ్డుప్రమాదాలపై అప్రమత్తంగా ఉడాలని, వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్తగా నడపాలని తెలంగాణప్రభుత్వం చీఫ్‌విప్ డాక్టర్ పట్నం మహేందర్‌రెడ్డి సూచించారు. చేవెళ్లమండలం రెఘడిఘనాపూర్ గ్రామానికి చెందిన రఘువీర్‌రెడ్డి రోడ్డు ప్రమాదంలో గాయాలపాలవటంతో అయనను ఆదివారం తెలంగాణప్రభుత్వం చీఫ్‌విప్ డాక్టర్ పట్నం మహేందర్‌రెడ్డి పరమర్శించారు. ప్రయాగ్‌రాజ్ మహకుంభమేళాకు వెళ్లి తిరిగి వస్తుండగా వాహనం దిగుతూ కాలు బెణికి అనారోగ్యానికి గురైన రఘువీర్‌రెడ్డి కుటుంబాన్ని తెలంగాణ ప్రభుత్వం చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్‌రెడ్డి సందర్శించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నర్సింలు, సీనియర్‌నాయకులు వెంకట్‌రెడ్డి,బిచ్చిరెడ్డి,విఠల్‌రెడ్డి, శ్రీరాంరెడ్డి,శ్రీధర్‌రెడ్డి,నరసింహారెడ్డి,వెంకట్‌రెడ్డి,చంద్రయ్య పాల్గొన్నారు.

విప్లవవీరుల త్యాగాలను స్మరించుకోవాలి

ఘట్‌కేసర్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

ఘట్‌కేసర్, మార్చి 17, ప్రభాతవార్త:

దేశంకోసం ప్రాణతా్యగాలు చేసిన భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌లు చూపిస త్యాగమార్గం ఆదర్శప్రాచమని ఎస్ఎఫ్ఐ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు అవినాష్, ప్రధానకార్యదర్శి కార్తీక్‌లు అన్నారు. ఘట్‌కేసర్ పట్టణంలో సోమవారం ఎస్ఎఫ్ఐ మండలకమిటీ ఆధ్వర్యంలో భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌లను స్మరించుకుంటూ ర్యాలీ నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ నాయకులతోపాటు విద్యార్థులు, యువకులు నినాదాలు చేస్తూ ర్యాలీలో ముందుకుసాగారు. అవినాష్,కార్తీక్‌లు మాట్లాడుతూ విద్యార్థుల హక్కులకోసం, నాణ్యమైనవిద్య అందుబాటులోకిరావడానికి, అన్యాయానికి వ్యతిరేకంగా పోరాడేవిధంగా వీరిస్ఫూర్తిని అనుసరించాలని సూచించారు. ఈకార్యక్రమంలో జిలా సహాయ కార్యదర్శులు సుబు, శ్యామ్, ఉపాధ్యక్షులు శ్యామ్, మండల కమిటీ సభ్యులు వినయ్, శ్రీరామ్, జితేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఆదరణ కరువైన ప్రజావాణి అందిన ఏకైక దరఖాస్తు

ప్రజావాణిలో ఫిర్యాదు లు స్వీకరిస్తున్న అధికారులు

దుద్యాల్, మార్చి 17, ప్రభాతవార్త:

స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి ఆదరణ కరువైంది. గత కొన్ని వారాలుగా ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్న దరఖాస్తులు మాత్రం రాకపోవడంతో అధికారులు ఖాళీగా కూర్చోవాల్సి వస్తుంది. సోమవారం నిర్వహించిన ప్రజావాణికి ఒకే ఒక్క దరఖాస్తు రావడం జరిగింది. అది కూడా రైతుబంధు పడడం లేదు అని గ్రామానికి చెందిన ఓ మహిళా ఫిర్యాదు అందించింది. నిర్వహించిన ప్రతి వారం దరఖాస్తులు రాకపోవడంతో దుద్యాల మండల ప్రజావాణికి ఆదరణ కరువైందని అధికారులు ప్రజలు మాట్లాడుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మహేష్ కుమార్, ఎంఈఓ విజయరామారావు, ఏవో హిమబిందు, ఎంపీఓ సత్యనారాయణ, సూపర్డెంట్ శ్రీనివాసులు, ఐసిడిఎస్ సూపర్వైజర్ జయశ్రీ, తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది నరసింహులు పాల్గొన్నారు.

ఓటర్లజాబితా సవరణపై పార్టీల, అధికారుల సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్‌డిఓ వెంకట ఉపేందర్‌రెడ్డి

కీసర, మార్చి 17, ప్రభాతవార్త:

ఓటర్ల జాబితాలో నమోదు, మార్పులు, చేర్పుల ప్రక్రియను సక్రమంగా నిర్వహించాలని కీసర ఆర్‌డిఓ కె.వెంకట ఉపేందర్‌రెడ్డి అన్నారు. కీసరలోని ఆర్‌డిఓ కార్యాలయంలో సోమవారం ఎన్నికల కమీషన్, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆదేశాల మేరకు ఎన్నికల నమోదు అధికారి ఆర్‌డిఓ వివిధ రజకీయ పార్టీల ప్రతినిధులు, తహశీల్దార్లు, మున్సిపల్ కమీషనర్లతో ఎన్నికల ప్రక్రియపై సలహాలు, సూచనల స్వీకరణకు సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో మేడ్చల్‌జిల్లా బిజెపి అధ్యక్షులు బుద్ది శ్రీనివాస్, కాంగ్రెస్‌పార్టీ నుంచి శంకర్‌గౌడ్, బీఆర్ఎస్‌పార్టీ నుంచి కష్ణ, బిఎస్‌పి నుంచి జంగయ్య, టిడిపి నుంచి జంగారెడ్డి, సీపీఐ నుంచి ఎం.నరేశ్ తదితరులు పాల్గొన్నారు.